# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :3ఇ:00 (కాంప్లిమెంటరీ కాపీ) బుధవారం24 జులై 2024 పేజీలు : 12 Digital Edition


# కుర్చీని కాపాడుకునే బడ్జెట్

## రాహుల్ గాంధీ

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



బడ్జెట్‌లో మిత్రపక్షాలను సంతృప్తిపరిచారన్న లోక్‌సభ ప్రతిపక్ష నేతమిత్రులను ఆనందింపజేసేందుకు సామాన్యులకు ఏమీ ప్రకటించలేదని ఆరోపణ?కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ-పేస్ట్ చేశారని మండిపాటు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ (మంగళవారం) లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2024-25పై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పెదవి విరిచారు. కేంద్ర బడ్జెట్‌ను 'కుర్చీని కాపాడుకునే బడ్జెట్'గా అభివర్ణించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను 'కాపీ అండ్ పేస్ట్' చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మంగళవారం కేంద్ర బడ్జెట్‌ను విమర్శిస్తూ, దీనిని కుర్సీ బచావో బడ్జెట్ అని అభివర్ణించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం 2024-25 బడ్జెట్‌ను తన 7వ వరుస ప్రజెంటేషన్‌గా ప్రవేశపెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఇది మొదటి బడ్జెట్. 2024 ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టో మరియు మునుపటి బడ్జెట్‌ల యొక్క "కాపీ అండ్ పేస్ట్" పని బడ్జెట్ అని కాంగ్రెస్ మాజీ చీఫ్ పేర్కొన్నారు.బడ్జెట్‌లో మిత్రపక్షాలను సంతృప్తిపరిచారని, ఇతర రాష్ట్రాల ప్రయోజనాలను పక్కన పెట్టి మిత్రపక్షాలకు బూటకపు వాగ్దానాలు చేశామని రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. బడ్జెట్ ద్వారా మిత్రులను ఆనందింపజేశారని, ఏఏలకు (అంబానీ, అంబానీ అనే అర్థంతో) ప్రయోజనం చేకూర్చేందుకు సామాన్యులకు ఎలాంటి ఉపశమనం కల్పించలేదని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో, మునుపటి బడ్జెట్లలను 'కాపీ అండ్ పేస్ట్' విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. నిరుద్యోగం ఉందని అంగీకరించారు: కాంగ్రెస్మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా ఎక్స్ వేదికగా బడ్జెట్ 2024-25పై తీవ్ర విమర్శలు గుప్పించింది. ప్రభుత్వం బడ్జెట్ ఆకట్టుకోవడంపై మాత్రమే దృష్టిసారించిందని, చర్యలపై ఫోకస్ చేయలేదని పేర్కొంది. కాపీ-పేస్ట్ ప్రభుత్వం అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. నిరుద్యోగం జాతీయ సంక్షోభం అనే విషయాన్ని ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం నిశ్శబ్దంగా అంగీకరించినట్టు అయిందని వ్యాఖ్యానించింది.రాజకీయపరమైన ఒత్తిళ్లు కూడా ఉన్నాయని ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ స్పందించింది.

# ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆశ్రయించారు. ఏపీ అసెంబ్లీ లో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని స్పీకర్ను ఆదేశించాలని మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు.సభలో ప్రతిపక్షంలో ఎవరు ఎక్కువ సభ్యులు ఉంటే వారికి ప్రతిపక్ష హోదా ఉంటుందని సూచిస్తూనే తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని కోరారు. ఏపీ శాసనసభలో పార్లమెంటరీ సాంప్రదాయాలను పాటించడం లేదని, తనకు ప్రతిపక్ష నేతగా హోదా ఇవ్వాలని లేఖ రాసినా ఇవ్వలేదని ఆరోపించారు.రెండు నెలల క్రితం జరిగిన ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా ఓటమి పాలైంది. 151 స్థానాల నుంచి ఈ ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్థానాలుండగా మొన్నటి ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేనకు కలిపి 164 స్థానాలు దక్కించుకున్నాయి.



# నీట్ పరీక్షపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

నీట్ పరీక్షపై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. నీట్ పరీక్షను మరోసారి నిర్వహించాల్సిన అవసరం లేదని చీఫ్ జస్టీస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో ధర్మాసనం తేల్చిచెప్పింది. కాపీ కొట్టిన విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. హుజారీబాగ్, పాట్నాలో మాత్రమే పేపర్ లీకైందని పేర్కొంది.పేపర్ లీక్ వల్ల 155 మందికి మాత్రమే లబ్ధి చేకూరిందని తెలిపింది. దేశమంతా పేపర్ లీకైనట్లు ఆధారాలు లేవని చెప్పింది. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహిస్తే 24 లక్షల మంది విద్యార్థులపై ప్రభావం పడుతుందని పేర్కొంది. అలాగే ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం కౌన్సెలింగ్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. పేపర్ లీక్ చేసిన, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు ఆదేశాలిచ్చింది..

# ఇథియోపియాలో ఘోర ప్రమాదం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

ఇథియోపియాలో ఘోర ప్రమాదం జరిగింది. దేశంలోని మారుమూల ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో ప్రస్తుతం అందిన సమాచారం మేరకు 146 మంది మరణించారు. ఈ మేరకు స్థానిక అధికారి ఒకరు ఇచ్చిన సమాచారం మేరకు.. దక్షిణ ఇథియోపియా లోని కెంచో షాచా గోజి జిల్లాలో జరిగిన బురద కారణంగా మృతి చెందిన వారిలో చిన్నారులు, గర్భిణులు కూడా ఉన్నారని స్థానిక అధికారి దగ్మావి అయేలే తెలిపారు. ఒక రోజు ముందు కొన్ని కొండచరియలు విరిగిపడటంతో రెస్క్యూ సిబ్బంది బాధితుల కోసం వెతకగా., సోమవారం ఉదయం సంభవించిన కొండచరియలు విరిగిపడటంతో చాలా మంది ప్రజలు సమాధి అయ్యారని., శిథిలాల నుంచి ఐదుగురిని సజీవంగా బయటకు తీశామని అయెలే తెలిపారు.

# ప్రధాని మోదీ తెలంగాణ పట్ల కక్ష

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



హైదరాబాద్: కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శించారని రాష్ట్ర సీఎం రేవంత్రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్పై ఆయన స్పందిస్తూ.. బడ్జెట్లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారని మండిపడ్డారు. "మా ప్రభుత్వంలోని మంత్రులు 18 సార్లు ఢిల్లీకి వెళ్లారు. తెలంగాణకు అవసరమైన నిధులు ఇవ్వాలని స్వయంగా నేను ప్రధానికి విజ్ఞప్తి చేశా. కానీ, తెలంగాణ పదం పలకడానికి కేంద్రం ఇష్టపడటం లేదు. మొదటి నుంచి ప్రధాని మోదీ తెలంగాణ పట్ల కక్ష కట్టారు. ఇప్పటి వరకు ఆర్ఆర్ఆర్కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఏ రంగానికీ సహకారం అందించలేదు. వికసిత్ భారత్లో తెలంగాణ భాగం కాదని ప్రధాని అనుకుంటున్నారుబడ్జెట్లో బీహార్, ఏపీని మాత్రమే పట్టించుకున్నారు. ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదు. 8 సీట్లు ఇచ్చి తెలంగాణ ప్రజలు భాజపా పట్ల వివక్ష చూపలేదు. 8 సీట్లు ఇవ్వడం వల్లే మోదీ ప్రధాని కుర్చీలో ఉన్నారు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వలేమని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ రాశారు. అలాంటప్పుడు కేంద్రమంత్రిగా కిషన్రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు? కేంద్రమంత్రి పదవి కోసం కిషన్రెడ్డి.. తెలంగాణ హక్కులను మోదీ వద్ద తాకట్టు పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారు. పోలవరానికి నిధులిచ్చిన కేంద్రం.. పాలమూరు- రంగారెడ్డికి ఎందుకు నిధులు ఇవ్వట్లేదు? తెలంగాణపై కేంద్రం చూపించే వివక్ష మంచిది కాదు" అని సీఎం రేవంత్ అన్నారు.

# తెలంగాణకుతీరని అన్యాయం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అనే పదమే ఉచ్ఛరించలేదని, కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణకు అన్యాయం చేస్తున్నాయని మాజీ మంత్రి హరీశ్రావు విమర్శించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాజీ మంత్రి వేముల ప్రశాంత్రెడ్డితో కలిసి హరీశ్రావు మీడియాతో

మాట్లాడారు.'ఏపీలో వెనుకబడిన జిల్లాలపై కేంద్ర బడ్జెట్లో మాట్లాడారు. తెలంగాణలో వెనుకబడిన జిల్లాలు లేవా. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా లేదు. కిషన్రెడ్డి,బండి సంజయ్ ఏం చేస్తున్నారు ? ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచి ఏం ప్రయోజనం. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ లేదు.

తెలంగాణకు బీజేపీ తీరని అన్యాయం చేసింది. తెలంగాణకు కేంద్రం ఇచ్చింది గుండు సున్నా'అని హరీశ్రావు విమర్శించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు కనీసం 15 రోజులు జరపాలని కోరితే ప్రభుత్వం దానిని కేవలం 4 రోజులకు కుదించిందని మండిపడ్డారు. తమ హయాంలో బడ్జెట్ సమావేశాలు 9 రోజులు నిర్వహించి డిమాండ్లపైనా చర్చించేవాళ్లమని గుర్తుచేశారు

# అంగవైకల్యం కంటే బుద్ధి వైకల్యం ప్రమాదకరం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

:అంగవైకల్యం కంటే బుద్ధి వైకల్యం చాలా ప్రమాదకరమని అంటున్నారు తెలంగాణ మంత్రి సీతక్క. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ దివ్యాంగుల కోటా కామెంట్లపై నెలకొన్న వివాదంపై మీడియాతో చిట్చాట్ సందర్భంగా సీతక్క తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

అంగవైకల్యం కంటే బుద్ధి వైకల్యం ప్రమాదకరం. అంతా అవగాహన ఉందని మాట్లాడే వాళ్లు.. ఇతరుల అభిప్రాయలు గుర్తించకపోవడం కరెక్ట్ కాదు. అది వాళ్ల మానసిక వైకల్యం. ఐపీఎస్కు ఫిజికల్ ఫిట్నెస్ అవసరం. పోలీసులకు కలెక్టర్లకు తేడా తెలియదా?..ఒక అధికారిగా ఉండి ఆమె అలా మాట్లాడడం తప్పు. ఆమె అలా మాట్లాడకుండా ఉండాల్సింది. ఆమె వ్యాఖ్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా".. అని మంత్రి సీతక్క అన్నారు.



# ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

## పాల్గొన్న నూకల బాల్రెడ్డి, జంగిటి విద్యనాథ్, నల్ల నాగుల వెంకట్ చారి

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్, నాయకురాలు పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జై చామల కిరణ్ కుమార్ రెడ్డి, జై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ జన్మదిన సంబరాలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, నల్ల నాగుల వెంకట్ చారి, నిడిగొండ శ్రీనివాస్, జిల్లా సందీప్ ,మాసపెట రవీందర్ రెడ్డి ,ఎండి మసూద్, బాలకిషన్ గౌడ్, మహాత్మ చారి, జంగిటి నరేష్, దిడిగా రమేష్ , ఎద్దు హరీష్ , దేవరకొండ రమేష్, అల్వాల రమేష్, వేముల వెంకట్ గౌడ్, జ్యోతి భాస్కర్ ,గుర్రపు బాలరాజు, నీల రమేష్ ,మోహన్ రెడ్డి ,మహేందర్ రెడ్డి, అక్కిరెడ్డి శ్రీధర్ ,ఉపేందర్ రెడ్డి, జంగిలి స్వామి ,మట్టి బాలరాజు ,మేకల రమేష్, చింతల కర్ణాకర్, కంటెం కరుణాకర్, అఖిల్ ,అభి, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య, మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, వేణు వందన తదితరులు పాల్గొన్నారు.




## శివ లీల ఫౌండేషన్ ఆధ్వర్యం లో నోట్ బుక్స్,పెన్నులు,చాక్లెట్లు పంపిణీ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్//
నల్లగొండ జిల్లా//

నల్లగొండ జిల్లా న్యూ కంబాల శివ లీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీల యొక్క కుమారుడు పూర్ణ చంద్రరెడ్డి పుట్టినరోజు సందర్భంగా నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెల్లాయిగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు నోట్‌జిబుక్స్,పెన్నులు,చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మెన్ కంబాల శివలిల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజులకు పెళ్లిరోజులకు తమ వంతుగా నిరుపేద కుటుంబాలకు, నిరుపేద విద్యార్థులకు, వృద్ధులకు, వికలాంగులకు నిత్యవసర సరుకులు సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు



# రాయలచంద్రశేఖర్ఆశయాలను కొనసాగించాలి

## .కె.రంగారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు పాటు భారత విప్లవోద్యమంలో ప్రజల కోసం ముఖ్యంగా పేదల కోసం అనేక త్యాగం చేశారని.సోషలిజం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రంగారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక భద్రాచలం పార్టీ కార్యాలయంలో ఆకాల మృతి చెందిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ,అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ చిత్ర పటానికి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం కె.రంగారెడ్డి,కల్పన.మాట్లాడుతూ. అమరుడు రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన పెదనాన్న రాయల వెంకట నారాయణ,సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ బాటలో నడిచాడని, 50 ఏళ్ల పాటు విప్లవొద్యమంలో కొనసాగరని తెలిపారు. 1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీజేఎస్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి, పి డి ఎస్ యు లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని వారు తెలిపారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దలాలలో పనిచేస్తూ పోడు భూముల కోసం పోరాటాలు చేశాడని వారు అన్నారు. ఎన్నో ఎన్కొంటర్లో నుండి తప్పించుకున్నాడని, ఎల్లన్న ఎన్కొంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని, ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు.చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు మునిగాల శివ ప్రశాంత్,కుమారి,కొట్టక్కమహేశ్వరి.తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు







పెండింగ్ డి.ఏ లు విడుదల చేసి పి ఆర్ సి ని తక్షణమే అమలు చేయాలి.మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు సి పి ఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి.పి ఆర్ టీ యూ టీ ఎస్ ఖమ్మం జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.రంగారావుపి ఆర్ టీ యూ మధిర మండల శాఖ ఆధ్వర్యంలో ఘనం గా సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం పి ఆర్ టీ యూ మధిర మండల శాఖ ఆధ్వర్యం లో మండలం లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల నుండి పి ఆర్ టీ యూ 2024 సంవత్సర సంఘ సభ్యత్వ నమోదు మరియు జనరల్ ఫండ్ క్యాంపెన్ కార్యక్రమాన్ని ఘనం గా చేపట్టినట్లు మధిర మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్సులు సి ఎహె వి రవికుమార్ జి కిరణ్ కుమార్ తెలిపారు.మొదటిరోజు రామచంద్రపురం రొంపిమల్ల వంగవీడు సిరిపురం మటూరు మర్లపాడు నిధనపురం తదితర పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల నుండి పి ఆర్ టీ యూ 2024 సభ్యత్వాన్ని చేపట్టామని తెలిపారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే ఉపాధ్యాయులు ఎంతోకాలం గా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ ప్రమోషన్స్,బదిలీలు చేపట్టడం హర్షించదగిన పరిణామమని పేర్కొన్నారు.ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు అన్నింటిని భర్తీ చేయాలని అప్పటివరకు విద్యావలంటీర్ లను నియమించాలని,స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం తో పాటు ఉపాధ్యాయుల పైన కూడా ఉందని విద్యార్థుల సంఖ్యను పెంపునదించుకునేలా ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.బదిలీ అయిన ఎస్ జి టీ ఉపాధ్యాయులను తక్షణం రిలీవ్ చేయాలని,పెండింగ్ డి.ఏ లు నాలుగు ఉండటం శోచనీయం అని పి ఆర్ సి అమలు కావాల్సి సంవత్సరం దాటిపోయినా ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం బాధాకరమని వెంటనే డి.ఏ లు విడుదల చేసి పి ఆర్ సి పై దృష్టిపెట్టాలని పేర్కొన్నారు. సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మోహన్ రెడ్డి డి వెంకటేశ్వరరావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాసరావు నాయకులు తూమాటి కృష్ణా రెడ్డి కె శాంతబాబు యం డి జమీర్ బి వి బి ఎన్ శర్మ కె వి లక్ష్మి రాజ్యం ఎస్ డి గుల్జార్ ఏ అరుణశ్రీ పి డి పి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న హోంగార్డ్..

ప్రజా గొంతుక న్యూస్/ బాచుపల్లి/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి విఎన్ఆర్ కాలేజ్ రోడ్ వద్ద రోడ్డు వైండింగ్ పనులు నత్త నడకన నడవడం కారణంగా రోడ్లు గుంతలు పడి వర్షం నీరు నిలిచిపోయి వల్ల వాహనదారులు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు. వాహనదారుల ఇబ్బందులు చూసి చలించి పోయిన మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ కృష్ణయ్య తన మానవత్వాన్ని చాటుకున్నాడు.

వాహనదారులు కనబడితే హెల్మెట్ లేదు, పేపర్లు సరిగా లేవు అని ఇబ్బంది పెట్టే ట్రాఫిక్ పోలీసులని ఎంతోమందిని చూసి ఉంటాం కానీ దీనికి భిన్నంగా ప్రజల ఇబ్బందులు గమనించి తను ఒక ప్రజా సేవకుడు అని పదిమందికి ఆదర్శంగా నిలిచిన హోంగార్డ్ కృష్ణయ్య విఎన్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ పరిసర ప్రాంతాల్లో గుంతలు పడిన ప్రాంతంలో స్వయంగా తనే చేతులతో మట్టిని లెవెల్ చేస్తూ రాళ్లని ఎత్తి పాడేస్తూ కనబడ్డ చిత్రం ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ కెమెరాకు చికింది.పలువురు స్థానికులు ఈ విషయంపై హర్షం వ్యక్తం చేశారు.





# ఆశయ సాధన కోసం పోరాడుదాం

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్

### ప్రజా గొంతుక జులై 23 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ నాయకులు,కేంద్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ రాయల చంద్రశేఖర్ ఆశయ సాధన కోసం మనమందరం కలిసి పోరాడుదాం అని పేదల పక్షపాతి సమ సమాజ స్థాపన కై పోరాడే,విప్లవ యోధుడు రాయల చంద్రశేఖర్ ఆశయ సాధన కోసం దోపిడీకి గురయ్యే ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని మంగళవారం నాడు ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పోరాటయోధుడు రాయల చంద్రశేఖర్ గారికి చిత్రపటానికి పువ్వులతో నివాళులర్పించి అనంతరం ముత్యాలంపాడు గ్రామ కమిటీ కార్యదర్శి ఈసం అశోక్ అధ్యక్షతన సంతాప సభలు నిర్వహించడం జరిగింది.ఈ సభల్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్య వర్గ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ.రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎవలేని త్యాగం చేశారని,ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం కార్యకర్తలు,ప్రజలు పోరాడాలని,ఆయన పేర్కొన్నారు.అమరుడు రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన పెదనాన్న రాయల వెంకట నారాయణ,సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ రాయల నాగేశ్వరరావు బాటలో నడిచాడని,ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవొద్యమంలో కొనసాగరని తెలిపారు.1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీజేఎస్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి,పి డి ఎస్ యు లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని ఆయన తెలిపారు.1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దళంలో పనిచేస్తూ పోడు భూముల కోసం పోరాటాలు చేశాడని అన్నారు.పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం,వరంగల్,పశ్చిమగోదావరి గుంటూరు,హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు.ఎన్నో ఎన్కౌంటర్ల నుండి తప్పించుకున్నాడని,ప్రధానంగా ఇల్లందు ప్రాంతంలో ఎల్లన్న ఎన్కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని,ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు.కాచనపల్లి,ముస్ని ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని వారు చెప్పారు.చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు కల్లూరి కిషోర్,మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ,మండల నాయకులు కల్లూరి పద్మ,ఈసం బాబురావ,కారం బాలరాజు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు పొడియం రాజు ఈసం శివ,రామకృష్ణ,విజయ్,మడకం నాగేష్,పుల్లయ్య, పెనుబల్లి ముత్యాలరావు,సున్నం ముత్తాలరావు,మడివి సీతారాములు,తాటి నాగేష్,కుంజా రంగారావు,ఈసం బాలరాజు,రాజారావు తదితరులు పాల్గొన్నారు.





# రాయల చంద్రశేఖర్ త్యాగం,కృషి కొనసాగించాలి

## మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్

### ప్రజా గొంతుక జులై 23 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ కేంద్ర కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏఐపీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోరాటయోధుడు రాయల చంద్రశేఖర్ సంతాప సభ మంగళవారం నాడు ములకలపల్లి మండలం పాత గుండలపాడు గ్రామపంచాయతీలో చల్మన్ నగర్ గ్రామంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వెల్కమ్ చలమన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సంతాప సభకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూప భాస్కర్ పాల్గొని ముందుగా కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పువ్వులతో నివాళులర్పించి అనంతరం సంతాప సభను ఉద్దేశించి మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎవలేని త్యాగం చేశారని,ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం కార్యకర్తలు,ప్రజలు పోరాడాలని,ఆయన పేర్కొన్నారు.అమరుడు రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన పెదనాన్న రాయల వెంకట నారాయణ,సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ రాయల నాగేశ్వరరావు బాటలో నడిచాడని,ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవొద్యమంలో కొనసాగరని తెలిపారు.1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీజేఎస్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి,పి డి ఎస్ యు లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని ఆయన తెలిపారు.1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దళంలో పనిచేస్తూ పోడు భూముల కోసం పోరాటాలు చేశాడని అన్నారు.పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం,వరంగల్,పశ్చిమగోదావరి గుంటూరు,హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు.ఎన్నో ఎన్కౌంటర్ల నుండి తప్పించుకున్నాడని,ప్రధానంగా ఇల్లందు ప్రాంతంలో ఎల్లన్న ఎన్కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని,ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు.కాచనపల్లి,ముస్ని ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని వారు చెప్పారు.చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు నూపా సరోజిని,ప్రగతిశీల యువజన సంఘం పాల్వంచ డివిజన్ నాయకులు కుర్సం ముకేశ్,గ్రామ కార్యదర్శి వెలకం వెంకటేష్,మడివి మాసయ్య పార్టీ గ్రామ నాయకులు మడకం వీరాస్వామి,సోయం దేశయ్య,కారం శ్రీను,కణితి జోగయ్య,ప్రగతిశీల మహిళా సంఘం గ్రామ నాయకులు అప్కా లాలమ్మ,సోడె సరోజిని,రైతు సంఘం నాయకులు మడకం రాజు,కణితి రాజు,అప్కా భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డాక్టర్ ని కలిసిన బోనకల్ మండలం మహిళా సంఘం

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొని ఉన్న వివిధ సమస్యలపై జిల్లా కమిటీ పిలుపుమేరకు బోనకల్ మండల ఐద్వా కమిటీ డాక్టర్ స్రవంతిని కలిసి ఆసుపత్రిలో నెలకొని ఉన్న వివిధ సమస్యలపై చర్చించారు.గోవిందాపురం (ఎల్ ) మోటమర్రి గ్రామాలలో రెండవ ఏఎన్ఎం మరియు స్వీపర్ లేకపోవటం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రధాన హాస్పటల్ నుండి వెనక ఉన్న పాత హాస్పటల్లోకి వెళ్లే దారి సరిగా లేకపోవటం వలన గర్భిణీలు ఇబ్బందులు పడుతున్నారని, చుట్టూ ప్రహరీ గోడ సరిగా లేకపోవడం వలన కుక్కలు, పశువులు లోపలకి ప్రవేశిస్తున్నాయని, గ్యాస్ ట్రబుల్ సంబంధించిన మాత్రలు కొన్ని నెలల నుంచి అందుబాటులో లేకపోవటం వలన రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యలన్నిటిని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని డాక్టర్ స్రవంతిని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం బోనకల్ మండలం నాయకురాలు బంధం వెంకటరాజ్యం, జొన్నలగడ్డ సునీత, తెల్లాకుల రజని, గద్దె భూషమ్మ, చింతల రమణ, నాగేంద్రం ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఐపీఎస్ సబర్వాల్ పై చట్టరితే చర్యలు తీసుకోవాలి.

## ఎన్ పి ఆర్ డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి.

## షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.

ప్రజా గొంతుక /జులై 24/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



వికలాంగులను కించపరిచే విదంగా పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సభర్వాల్ పై చర్య తీసుకోవాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై శరత్ కుమార్ కు ఐపీఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేస్తున్న సీనియర్ ఐఏఎస్అధికారి స్మిత సభర్వాల్ వికలాంగులను కించపరిచే విదంగా జులై 21నాడు ట్విట్టర్ లో అంధుడిని కారు డ్రైవరుగా నియమిస్తామా? వైకల్యం ఉన్న వైద్యుడితో శస్త్రచికిత్స చేయించుకుంటామా?" అని పోస్ట్ పెట్టినారు. దీంతో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తూ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఆమె పెట్టిన పోస్ట్ ఐక్య రాజ్యా సమితి హక్కుల ఒప్పంద పత్రం మరియు 2016 %ూౌణ% చట్టంలో పేర్కొన్న సమానత్వం మరియు వికలాంగుల పట్ల వివక్షతకు పూర్తి భిన్నమైంది.వికలాంగులను కించపరిచే ఉద్దేశంతో బహిరంగంగా ఉద్దేశపూర్వకంగా అవమానించారు. వికలాంగులను అగౌరవపరిచెందుకు ప్రయత్నం చేశారు.2016 %ూౌణ% చట్టం సెక్షన్ 34 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో వికలాంగుల కొరకు ప్రత్యేకంగా వైకాల్యాన్ని బట్టి రిజర్వ్ పోస్టులు గుర్తించి ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని స్పష్టంగా ఉంది.2016 %ూౌణ% చట్టం సెక్షన్ 92(%ూ),(డీ),(జ%) కేసు నమోదు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం బహుకరణ

ప్రజా గొంతుక జూలై 22 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ ఎంపీడీవో ఇన్చార్జ్ నీలిమ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించిన జిల్లా కార్యదర్శి ఆరె కంటి యేసయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్నాయకులు ఎర్ర ఆంజనేయులు సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నమెంట్ ఆఫీసులో ప్రతి డిపార్ట్మెంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని వారు గత కొంతకాలంగా ప్రతి గవర్నమెంట్ ఆఫీసులలో అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరిస్తున్నామని వారు తెలియజేశారు కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది



## ఎలిగేడు ఎంపిడిఓ కార్యాలయాన్ని

# సందర్శించిన జిల్లా కలెక్టర్.

ప్రజా గొంతుక న్యూస్/ ఎలిగేడు





ప్రభుత్వం మహిళా శక్తి కింద చేపట్టిన వివిధ కార్యక్రమాలకు లబ్ధిదారులను పకడ్బందీగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. మహిళా శక్తి కార్యక్రమం, స్వశక్తి మహిళా సంఘాల రుణాలు వంటి పలు అంశాల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా బ్యాంకు లింకేజ్ రుణాలతో పాడి పశువుల యూనిట్ల పంపిణీ, పౌల్ట్రీ మొదలగు వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు కోరకు లబ్దిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మహిళా శక్తి కార్యక్రమం కింద ఎంపిక చేసిన లబ్ధిదారులు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని, ఈ దిశగా వ్యాపార ధోరణితో ఎదగాలని ఉత్సాహంగా ఉన్న మహిళా సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాల రుణాల లక్ష్యం సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. మహిళ సంఘాల ఎన్.పి.ఏ రికవరి పై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మహిళా సంఘాలు బ్యాంకులకు రుణాలు చెల్లించే క్రమాన్ని అనుసరించి అందించే గ్రేడింగ్ సక్రమంగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి గడువు లోగా పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే రవీందర్, డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్, ఎపిడి సత్యనారాయణ, ఎంపీడీవో వై భాస్కరరావు, తహసిల్దార్ స్వర్ణ, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఐకేపి ఎపిఎం సుధాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీఐ మధు..

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు






లైఫ్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్ మరియు రైట్ పాత్ హ్యూమానిటీ టీవీ ట్రస్ట్ చైర్మన్ షేక్ గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందే గర్భిణీ స్త్రీలకు మరియు మేజర్ ఆపరేషన్ చేయించుకునే రక్తహీనత కలిగి బాధపడే వారికి రక్తం అందాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన సీఐ మధుగారు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుల్ని అభినందించినారు.మధిర సివిల్ హాస్పిటల్ డాక్టర్ అనిల్ పాల్గొని ప్రతి 90 రోజులకి ఒకసారి ఆరోగ్యవంతులు అందరూ విరివిగా రక్తదానం చేయచ్చని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మరియు పాటిబండ్ల సత్యం బాబు చేతుల మీదుగా రక్తదాతలకి పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ పృధ్వి నాయక్ లైఫ్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్ చైర్మన్ ఫైమున్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు ఈ కార్యక్రమానికి ఎహెరా రాజు కే శ్రీను కోన నరసింహారావు ఆర్గనైజింగ్ సభ్యులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రభుత్వ రక్త నిధి సిబ్బంది నర్సింగ్ సిబ్బంది ఎహె ఈ ఓ గోవింద్ ఎస్ టీ ఎస్ సందీప్ హెల్త్ అసిస్టెంట్ శ్రీను షేక్ మహబూబ్ ఎహెరా చైర్మన్ రాజు శ్రీధర్ ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

# పక్షపాతంతో మేడిపండు లాంటి

# బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రం

ఎం గిరి. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నేత...

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మేడిపండు లాగా,పక్షపాతంతో కూడుకొని ఉన్నది,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ విమర్శ,,కేంద్రం ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఏడవ సారి పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పక్షపాతంతో కూడుకొని ఉన్నది, తమ ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం కొన్ని రాష్ట్రాలకే ఎక్కువ నిధులు కేటాయించి స్వామి భక్తిని ప్రదర్శించింది 1,48 కోట్లు విద్య నైపుణ్య అభివృద్ధికి ఏ మూలకు సరిపోవని గ్రామీణ అభివృద్ధికి కేటాయించిన నిధులు చూస్తే,2,66 లక్షల కోట్లు దేశవ్యాప్తంగా చూసినప్పుడు కేటాయింపులుతక్కువగా ఉన్నాయి గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇప్పుడు మరలా గ్రామీణ ప్రాంత పేదలకు మూడు కోట్ల ఇల్లు కట్టిస్తామని చెప్పడం మోసపూరితమైనది వచ్చే సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయం కోటి మందితో చేపడతామని చెప్పడం వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు చూస్తే1,52 లక్షల కోట్ల మాత్రమే ఇది ఇది రైతాంగాన్ని మభ్యపెట్టే కార్యక్రమం, కోట్ల మంది విద్యార్థులు చదువుకుంటుంటే సంవత్సరానికి ఒక్క లక్ష మందికి విద్యా రుణం ఇస్తామని చెప్పడం విద్యార్థులను మోసం చేయడమే విద్యారంగానికి కేటాయించిన నిధులు అరకొర గతంలో ఇస్తామన్నా రెండు కోట్ల ఉద్యోగాలు మాటను,మరిచి కొత్త వాగ్దానాలు చేస్తున్నారు, 500 పెద్ద కంపెనీలు పెట్టి కోటి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పటం పెద్ద అబద్ధం ప్రజా సంక్షేమానికి ఖర్చు పెట్టాల్సినటువంటి నిధులు ప్రజల సామాజిక ఆర్థిక అసమానతలు పోగొట్టడానికి బదులు ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న దేవాలయాలన్నీ అభివృద్ధి చేస్తామని చెప్పటం రాజకీయం తప్ప మరొకటి కాదు 8 నెలల కోసం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేదిగా ఉంది ఆశ్చర్యకరంగా అప్పులు వసూలు చేయటానికి ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది అప్పులు రద్దు చేసేది వీరే బడా బడా పెద్దలకి రాయితీలిచ్చి ఆదుకునేది వీరే ప్రజలను నమ్మించడానికి ఇటువంటి ట్రిక్స్,,12 ఇండస్ట్రియల్ పార్క్ లు పెడతామని చెప్పారు ఎక్కడో చెప్పలేదు,వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు అనుగుణంగా కేటాయింపులు లేవు కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించారు మిగతా వాటిని విస్మరించారు తెలంగాణకు విభజన చట్టంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదు తెలంగాణ ఎడల వారికున్న వైఖరి తెలియజేస్తుందని అన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ ను చాటిన మాతృశ్రీ డిగ్రీ కళాశాల

ప్రజా గొంతుక/చౌటుప్పల్



మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినిలు మానస (బిఎస్సి -ఎంపిసిఎస్) నాల్గవ సెమిస్టర్ లో 10/10 ఎస్జీపిఎ మరియు వనం శివాని(బి.కామ్) ఆరవ సెమిస్టర్ లో 10/10 ఎస్జీపిఎసాధించగా...మరో 56 మంది విద్యార్థులు 9.0 కంటే ఎక్కువ ఎస్జీపిఎ సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు.

ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ డా,,వి.సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదువుతూ. ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. మరియు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి తో పాటు అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఆర్టీఐ సతీష్ చేతుల మీదుగా పింఛను మంజూరు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం పిపల్ పహాడ్ గ్రామంలో పోస్ట్ అఫిస్ వద్ద బోల్ల యాదమ్మకు ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ చేతుల మీదుగా పింఛను ఇప్పించడం జరిగింది. పీపల్ పహాడ్ గ్రామనికి చెందిన బోల్ల యాదమ్మ భర్త శివయ్య గత మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించగా అతను బ్రతికి ఉండగా పింఛన్ తీసుకోగా తను మరణించిన తరువాత బోల్ల యాదమ్మ వితంతు పింఛను కోసం దరఖాస్తు చేసుకోగా గత మూడు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ కార్యాలయం, మండల కార్యాలయల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయింది. ఆవిడ గ్రామంలో ఉన్న ఆర్టీఐ రక్షక్ టీం సభ్యులు రోశనగరి యాదయ్య, బుగ్గరాములు, ని సంప్రదించగా వివరాలు తీసుకుని కార్యాలయలలో విచారణ చేసి బోల్ల యాదమ్మ కు పింఛను మంజూరు చేయాలని అధికారులను ప్రశ్నించగా వెంటనే ఈ నెలలో పింఛను మంజూరు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీపీఎం డి. భార్గవి రోశనగరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి వద్ద ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో,

## బోనాలతో ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

ప్రజాగొంతుక న్యూస్ హుజూర్ నగర్

హుజూర్ నగర్ పట్టణం లోని ఫైర్ స్టేషన్ వద్ద ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల జాతరను 23వ వార్డులోని ఎల్లమ్మ తల్లి గుడి వద్ద ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో,బోనాలతో ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ సందర్భంగా 23 వ వార్డు కౌన్సిలర్ జక్కుల వీరయ్య మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ప్రజలందరినీ చల్లని చూపుతో చూడాలని, సమృద్ధిగా వానలు కురిపించి పంటలు పండేటట్లు జీవించాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో,చల్లగా ఉండేటట్లు ఆ తల్లి చూడాలని వేడుకున్నారు. ఈ జాతర కార్యక్రమంలో వర్ధనమ్మ, గురు ప్రసాద్, లక్ష్మణ్, జగ్గుల నరేష్, వెంకన్న, వీరబాబు, నాగమ్మ, పంతులమ్మ తదితరులు పాల్గొన్నారు



## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో చర్ల రేంజర్ ఉపేందర్ కి వినతిపత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పోడు సాగు భూములకు పట్టాలి ఇవ్వాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చర్ల ఫారెస్ట్ రేంజర్ ఉపేందర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పోడు కొట్టుకొని సాగు చేసుకుంటున్న భూములకి పట్టాలి ఇవ్వకుండా ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వం కలిసి భూములు దున్నుకొని ఇవ్వకుండా పంటలు వేసుకునియ్యకుండా వేసిన పంటలను నాశనం చేస్తూ కాలం పబ్బం గడిపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో పీసా 1/70 యాక్టివ్ అటవీ హక్కుల చట్టం ప్రకారం ఏజెన్సీలో ఆదివాసీలకు హక్కులుఅని చెప్పి ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూములకి పట్టాలి ఇవ్వకుండా ఆపుతున్నారని వారన్నారు బడా పెట్టుబడిదారులకి కార్పొరేట్ శక్తులకి అటవీ హక్కుల నిబంధనలు ఉల్లంఘిస్తూ న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తూ అధికారులు వాళ్లకెట్ల పర్మిషన్లు ఇస్తున్నారో పరిశ్రమలకు బిల్డింగ్ లకి నిర్మాణాలకు ఎలా పరిమిషన్లు ఇస్తున్నారో చర్ల మండల ప్రజలకు చెప్పాలని వారన్నారు.75 ఏళ్ల స్వతంత్ర భారతంలో కూడు, గూడు గుడ్డ లేకుండా అర్ధాకలితో అలమటిస్తున్న ఆదివాసులకు ఎకరం భూమి కొట్టుకొని సాగు చేసుకుంటే వీళ్లకు చట్టాలు నిబంధనలు గుర్తుకు రావడం లేదా అని ఆయన అన్నారు తక్షణమే ఏజెన్సీ ఆదివాసులకు వారి హక్కుల ప్రకారం సాగు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఇర్ప సమ్మక్క.మంగక్క.రాజు.తులసి.రాసి రమేష్.బయమ్మ.రాజమ్మ.భవాని శంకర్.పొడుభూముల సాగుదారులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీలో పేరు లేని రైతులు ఆందోళన చెందవద్దు



వ్యవసాయ అధికారి గంగాజమున
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 23/07

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రుణమాఫీ కార్యక్రమంలో మొదటి విడతగా లక్షలోపు రుణమాఫీ జరుగుతున్నది ఇందులో భాగంగా ఏదేని కారణాలవల్ల ఎవరైనా రైతు కు రుణమాఫీ కానట్లయితే మొదటి విడతలో పేరు లేకపోతే ఏలాంటి ఆందోళన చెందవద్దు మొదటి విడతలో పేరు లేని రైతులు శాయంపేట రైతు వేదికలో ఏర్పాటు చేసినటువంటి సహాయ కేంద్రంలో మీ యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ మీ యొక్క ఫోన్ నెంబర్ , సమస్య వివరాలు రాసి దరఖాస్తు పెట్టుకోగలరని ఏవో గంగాజమున తెలిపారు

## ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
మెట్రో న్యూస్/ఎలిగేడు





ఎలిగేడు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బుర్హాన్ మియాపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనీ తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు వచ్చాయా,పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించి పెండింగ్ ఉన్న చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం , రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు.బుర్హాన్ మియాపేట గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ గ్రామంలో గర్భిణులను 100 శాతం ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేసి, రెగ్యులర్ పరీక్షలు చేయించుకునేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఎంపీ చామలను కలిసిన

ఉద్యమకారుడు
కొంతం యాదిరెడ్డి
యాదాద్రి భువనగిరి జులై 23
ప్రజా గొంతుక ప్రతినిధి



భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంత యాదిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల సమస్యలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో చర్చించానని. అన్నారు ఎంపీ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారని ఆయన అన్నారు

# మహిళా శక్తి కింద లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలి...



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ప్రభుత్వం మహిళా శక్తి కింద చేపట్టిన వివిధ కార్యక్రమాలకు లబ్ధిదారులను పకడ్బందీగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. మహిళా శక్తి కార్యక్రమం, స్వశక్తి మహిళా సంఘాల రుణాలు వంటి పలు అంశాల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా బ్యాంకు లింకేజ్ రుణాలతో పాడి పశువుల యూనిట్ల పంపిణీ, పౌల్ట్రీ మొదలగు వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు కోరకు లబ్దిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు మహిళా శక్తి కార్యక్రమం కింద ఎంపిక చేసిన లబ్ధిదారులు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని, ఈ దిశగా వ్యాపార ధోరణితో ఎదగాలని ఉత్సాహంగా ఉన్న మహిళా సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాల రుణాల లక్ష్యం సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. మహిళ సంఘాల ఎన్.పి.ఎ రికవరి పై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మహిళా సంఘాలు బ్యాంకులకు రుణాలు చెల్లించే క్రమాన్ని అనుసరించి అందించే గ్రేడింగ్ సక్రమంగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు అనంతరం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి గడువు లోగా పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే రవీందర్, డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్, ఎపిడి సత్యనారాయణ, ఎంపీడీవో వై భాస్కరరావు, తహసిల్దార్ స్వర్ణ, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఐకేపి ఎపిఎం సుధాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జున్ గుట్ట వద్ద ఉన్న ఫెర్రి పాయింట్ సందర్శించిన...



పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణహిత, గోదావరి వరద నీటితో ఉదృతంగా ప్రవహిస్తుంది కావున అధికారులు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,ఐజి ఆదేశించారు. మంచిర్యాల జోన్ కోటపల్లి మండలం లోని అంతరాష్ట్ర సరిహద్దు బ్రిడ్జ్, అర్జున్ గుట్ట వద్ద ఉన్న ఫెర్రి పాయింట్ సందర్శించి ప్రాణహీత వరద ఉద్రుతి ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,,గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రాణహిత వరదల వలన తలెత్తిన పరిస్థితులను పర్యవేక్షించి పరివాహక ప్రాంత చుట్టుపక్కల ఉన్న గ్రామాలు ఎంతవరకు సురక్షితంగా ఉన్నాయి ఎలాంటి అవసరమైన సహాయ చర్యలు అందించేందుకు తెలుసుకోవడం కోసం ఈ ప్రాంతాలను సందర్శించినట్లు తెలిపారు. వరదల వలన ఇబ్బంది ఏర్పడిన సమయంలో రక్షణ చర్యలు చేపట్టేందుకు వెంటనే స్పందించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా కాపాడడం కోసం శిక్షణా పొందిన సిబ్బంది తో పాటు ఒక వాటర్ బోటు, వివిధ రక్షణ పరికరాల ద్వారా కూడిన డిడిఆర్ఎఫ్ (డిస్టిక్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) పోలీసు టీమ్ ఎల్లపుడు అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు. పలు చోట్ల లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరడం, లో లెవెల్ బ్రిడ్జ్ లు మునిగి రహదారుల పై నుండి వరద ప్రవహించడం వలన రవాణా రాకపోకలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ముంపునకు గురైన ప్రజలు ఎవ్వరూ అధైర్య పడవద్దని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసువారి సహాయం పొందాలని విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల, వరదల వలన ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సీపీ అధికారులను ఆదేశించారు.అత్యవసరమ యితే తప్ప బయటకి రావద్దని ఉదృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లుతున్న వరద నీటిని, జలపాతం లను, చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ తదితరులు ఉన్నారు.

# వృద్ధురాలకు నిత్యవసర సరుకులు అందజేత



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,పోచన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధురాలు నల్ల బుచ్చమ్మకు సామాజికవేత్త పోతుల రాములు మానవత దృక్పథంతో నిత్యవసర సరుకులుగా 25 కిలోల బియ్యం పప్పు నూనె నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచన్నపేట గ్రామంలో ఎవరికీ ఏ కష్టం వచ్చినా ఒక ఫోన్ చేస్తే ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంలో ముందుంటున్న సామాజికవేత్త పోతుల రాములకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. రానున్న రోజుల్లో వారి సేవలు ఇలాగే కొనసాగాలని ,ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పోతుల రాములు, మేకల ఉపేందర్రెడ్డి, శ్రీపతి అనిల్, కొమ్మ సత్యనారాయణ, మామిడి ఐలయ్య పాల్గొన్నారు.

# పల్లె దవాఖాన మంజూరుకై వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన విజేత స్పోర్ట్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు గ్రామంలో జనాభా 3500 పైగా జనాభా ఉందని , వృద్ధులు, రైతులు, కార్మికులు షుగర్,ఆస్తమా,బిపి వ్యాదులతో బాధపడుతున్నారు. సరైన రవాణా సౌకర్యాలు లేవు.అలాగే చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రాథమిక పాఠశాలకి, హైస్కూల్ కి విద్యార్థిని విద్యార్థులు వస్తున్నారని పల్లె దవాఖాన ఏర్పాటు చేసినట్లయితే మా గ్రామ ప్రజలకు మరింత సౌకర్యమైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. కావున భూపతిపూర్ గ్రామానికి పల్లె దవాఖాన మంజూరు చేయాలని వడ్డే లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కస్తూరి సతీష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు సోమ రమేష్ రెడ్డి, మామిడాల నాగరాజు, గుండోజీ నరేష్,చిట్టెటి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

# యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

యోగా శిక్షకులు గురువు చాడ పాపిరెడ్డి కి సన్మానం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణా కేంద్రం శిక్షకులు,యోగా గురూజీ చాడ పాపిరెడ్డి తెలిపారు.సూర్యాపేట లో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణా కేంద్రం స్థాపించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా శిక్షణ పొందుతున్న సాధకులు గురువు చాడ పాపిరెడ్డీ నీ ఘనంగా సన్మానించారు.కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ 2006 నుండి 2008 వరకు యోగా నేర్చుకొని 2014 జూలై 23 న సూర్యాపేట లో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణా కేంద్రం స్థాపించి యోగా ద్వారా ఇప్పటి వరకు ఎంతో మందికి ఆరోగ్యపరంగా 10 సంవత్సరాలు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మా సంస్థ ద్వారా యోగా నేర్చుకున్న సాధకులు సుదర్శన్ రెడ్డి సుధాకర్ మమతలు రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో యోగ పోటీలో పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొంది సూర్యాపేటను జాతీయస్థాయిలో నిలిపినట్లు తెలిపారు. యోగ శిక్షణ కేంద్రానికి రాలేని వారికి ఆన్లైన్ గూగుల్ మీట్ యాప్ ద్వారా ఇంటి దగ్గర ఉండి యోగా నేర్చుకునే విధంగా శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరు యోగ నేర్చుకొని ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. కొన్ని వ్యాధులకు మందుల ద్వారా కాకుండా యోగా ద్వారా కూడా నయం చేయవచ్చు అన్నారు. సాధకుల యొక్క సహకారంతో పట్టణ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ సంస్థ ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సాధకులు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన

ప్రజా గొంతుక జూలై 22 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్లగొండదేవరకొండ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన



దేవరకొండ మున్సిపల్ ఛైర్మన్, కార్యాలయ అధికారుల వేధింపులు నిరసిస్తూ పారిశుద్ధ్య కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్మికులను నిత్యం వేధింపులకు గురి చేస్తూ, కార్యాలయ అధికారులతో కుమ్మక్కై, వేతనాలలో కోతలు విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని సీఐటీయూ జిల్లా సభ్యుడు వెంకటయ్య ఆరోపించారు.

## ఆరోగ్యశాఖ మంత్రి. దామోదర రాజనర్సింహను. కలిసిన తెలంగాణ ఉద్యమకారులు

యాదాద్రి భువనగిరి జూలై 23 ప్రజా గొంతుక ప్రతినిధి..



తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మంగళవారం కలసి శుభాకాంక్షలు చెప్పారు తెలంగాణ ఉద్యమకారులకు.ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మంత్రి వెంటనే స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను పరిష్కరిస్తామని అన్నారని వారు అన్నారు మంత్రిని కలిసిన వారిలో ఉద్యమకారుల ఫోరం నాయకులు ఇంద్ర కుమార్ యాదిరెడ్డి సుదర్శన్ కుమారస్వామి నరసింహ తదితరులు పాల్గొన్నారు

# బడి పిల్లలకు ప్రమాదంగా మారిన డ్రైనేజ్



తారు రోడ్డుపై నుండి తండాలోకి ప్రవేశించడానికి తండా ప్రజలకు కూడా ప్రమాదంగా మారిన డ్రైనేజ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ డ్రైనేజీ పై స్పందించి పై కప్పు నిర్మించాలి
జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం సాల్వీడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని దీప్లా నాయక్ తండాలో తారు రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజ్ తో బడి పిల్లలకు ప్రమాదంగా మారిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తారు రోడ్డు ప్రక్కన డ్రైనేజీ లోతుగా వేయడంతో పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మరియు తాండ వాసులకు ప్రమాదంగా మారిందని అన్నారు.ఈ డ్రైనేజీ పైనుండి దాటుకుంటూ విద్యార్థులు బడికి వెళ్లాలంటే భయపడుతున్నారు.అదేవిధంగా తండావాసులు కూడా నిత్య అవసరాల కొరకు పెద్ద గ్రామాలకు వెళ్లి తిరిగి తండా లోపలికి తారు రోడ్డు దగ్గర నుండి ఆ డ్రైనేజీని దాటుకుంటూ వెళ్ళాలి.ఒకవేళ అనుకోని పక్షంలో కాలు గాని అందులో పడితే ప్రాణాలకే ప్రమాదం ఉందని తెలిపారు.కాబట్టి ఈ విషయంపై ప్రభుత్వ ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని ఆ డ్రైనేజీ పైన పైకప్పు వేస్తే బాగుంటుందని సూచించారు.

# ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూర్ మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

అన్ని వర్గాల ప్రజలకు అండగా మోడీ 3.0 బడ్జెట్
ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి ఏర్పడ్డాక కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ బడ్జెట్ పై స్పందించిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత లక్ష్యంగా పనిచేస్తుందని, దానికి అనుగుణంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా కేంద్ర బడ్జెట్ రూపొందించారని సంపత్ రావు కితాబిచ్చారు. ముఖ్యంగా దేశానికి అన్నం పెట్టే రైతన్నను రాజు చేయాలనే ఉద్దేశంతో, వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకరావడానికి బడ్జెట్ లో పెద్దపీట వేయడం జరిగిందని సంతోషించారు. మహిళా సాధికారత దిశగా మహిళలను ప్రోత్సహించడం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపారని, బడ్జెట్ లో మహిళలకు అత్యధిక నిధులు కేటాయించడం దానికి నిదర్శనమని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, మానవ వనరుల అభివృద్ధి, సామాజిక న్యాయం, ఉత్పత్తి సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక వసతులు, పరిశోధన అభివృద్ధి, అత్యధిక సంస్కరణలు, తదితర అనేక విషయాలను పరిధిలోకి తీసుకొని కేంద్ర బడ్జెట్ ను రూపొందించాలని, దీని ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిన ప్రభుత్వంగా చరిత్రలో నిలుస్తుందని సంపత్ రావు అన్నారు. ఈ బడ్జెట్ ను దేశ ప్రజలు సంతోషంగా స్వాగతిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

# 360 మంది అభ్యర్థులు డీఎస్సీ పరీక్షకు హాజరు...

డి.ఈ.ఓ –డి.మాధవి. ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో డిఎస్సీ పరీక్షకు 360 మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు మంగళవారం జరిగిన ఉపాధ్యాయ నియామకాల డీఎస్సీ పరీక్షకు మొత్తం 385 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 360 మంది అభ్యర్థులు హాజరయ్యారని, మంథని జేఎన్టీయూలో 200 మంది అభ్యర్థులకు 185 మంది అభ్యర్థులు, పెద్దపల్లిలోని మదర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాలలో 95 మంది అభ్యర్థులకు 90 మంది అభ్యర్థులు, ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 90 మంది అభ్యర్థులకు 85 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యా శాఖ పరంగా ఒక అబ్జర్వర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, మంగళవారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డి.ఈ.ఓ. ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉద్యోగులను,ఉపాధ్యాయులను తీవ్ర నిరాశపర్చిన బడ్జెట్

టి.ఎస్.యూ.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ రావు
ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉద్యోగులను,ఉపాధ్యాయులను తీవ్రంగా నిరాశపర్చిందని టి.ఎస్.యూ.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ రావు అన్నారు.ఉద్యోగ,ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఒపిఎస్ మాట లేదు,నేషనల్ పెన్షన్ స్కీమ్ ను యదావిధిగా కొనసాగిస్తామని చెప్పడం, ఆదాయ పన్ను స్లాబ్ లో పెద్దగా మార్పులు చేయకపోవడం నిరాశ పర్చిందని,ఈ రెండు అంశాలపై కేంద్ర వైఖరి అందరిని నిరాశకు గురిచేసిందన్నారు.విద్యా రంగానికి,శిక్షణా ఉపాధి రంగానికి కలిపి లక్షా నలభై ఎనిమిది వేల కోట్లు కేటాయింపు మొత్తంగాచూస్తే విద్యారంగానికి 3శాతం కేటాయింపే.ఇది ఏ మాత్రంచాలదు.బడ్జెట్ ప్రసంగంలో ప్రాథమిక విద్య నుండియూనివర్సిటీ విద్యవరకు ఒక్క మాటకూడా లేక పోవడం విద్యారంగం పట్ల కేంద్ర వైఖరికి నిదర్శమని విమర్శించారు.ప్రైవేట్ వైపు దారి మళ్ళడానికి కేంద్రం చర్యలు ఊతమిచ్చేలా ఉన్నాయన్నారు.అలాగే మొత్తం బడ్జెట్ లో కూడా తెలంగాణ రాష్ట్రనికి మొండిచేయి చూపారు.రాష్ట్ర విభజన చట్టంలో పేర్కోన్న బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ,కాజీపేట కొచ్ ప్యాక్టరీ,ఏ నీటి పారుదల ప్రాజెక్ట్ కు కూడానిధులు కేటాయించకపోవడం స్పష్టంగా కన్పింస్తుందని,కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ల బడ్జెట్ మాత్రమే,ప్రజా బడ్జెట్ కానే కాదన్నారు.

# అంబేద్కర్ చౌరస్తాలో ఐమాక్స్ లైట్లకు మోక్షం ఎప్పుడు

చెప్పినా పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్ కార్యదర్శి
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల పరిధిలోని, ముజాహిద్ పూర్ గ్రామంలో, ప్రధాన చౌరస్తా అంబేద్కర్ విగ్రహం దగ్గర గత రెండు మూడు సంవత్సరాల నుండి ఐమాక్స్ లైట్లు పడడం లేదు ఈ విషయాన్ని గత సర్పంచికి కార్యదర్శి కి చెప్పిన పట్టించుకోలేదు ఇప్పటికైనా గ్రామస్తులు ఎన్నోసార్లు కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ కి విన్నవించిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు, గత రెండు సంవత్సరాల నుండి కార్యదర్శి కి ఎన్నోసార్లు విన్నవించిన వారు చేయిస్తామని మాటలతో సమయాన్ని జరుపుకుంటూ వెళ్తున్నారు కానీ ఇప్పటివరకు చేయించడానికి ముందుకు రావడం లేదు ఈ విషయంపై కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ ఎంపీపీ ప్రతి ఒక్క అధికారి అతి తొందరలో స్పందించి వీలైన త్వరగా అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో ఐమాక్స్ లైట్లు నూతనంగా ఏర్పాటు చేస్తారని లేదా అవే ఐమాక్స్ లైట్లు రిపేర్ చేయగలరని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను అందచేసిన ఎస్సై ఎస్ కృష్ణయ్య



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)

ఆత్మకూరు(ఎం)మండలంలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను అందచేసిన ఎస్సై ఎస్ కృష్ణయ్య. వారు మాట్లాడుతూ ప్రజలంతా వ్యక్తిగత వస్తువుల విషయంలో కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే మీ వస్తువులను కోల్పోకుండా ఉంటారు అని ఎస్సై అన్నారు.మండలానికి చెందిన ముగ్గురు మొబైల్ ఫోన్లు పోగొట్టుకునీ పోలీసులకు ఫిర్యాదు చేసినందున వారి ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానం సీఈఐఆర్ ద్వారా కనిపెట్టి బాధితులు ఆత్మకూరు కు చెందిన గట్టు శంకర్,మల్లయ్య, భిక్షపతిలకు అందచేసారు. ఈ సందర్భంగా బాధితులు ఎస్సైకి పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గం. ల నుండి మ.2.00 గం. వరకు పెద్దపల్లి జెండా చౌరస్తా దగ్గర ఉన్న అమర్ చంద్ కల్యాణమంటపం లో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిభిరం విజయవంతం అయింది. రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సహకారంతో నిర్వహించిన ఈ నేత్ర వైద్య శిబిరంలో 140 మంది కి పైగా హాజరైనారు. వైద్య బృందం కంటిలో శుక్లాలు ఉండి కంటి చూపు మందగించిన 85 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించి వారిలో నుండి మొదటి బ్యాచ్ లో 44 మందిని బస్సులో రేకుర్తి తరలించనైనది,త్వరలో మిగిలిన 41 మందిని రెండవ బ్యాచ్ గా రేకుర్తి కంటి హాస్పిటల్ కు పంపించి వారికి ఆపరేషన్ చేయించబడును.ఇట్టి ఉచిత నేత్ర వైద్య శిభిరానికి హాజరైనా 140 మందికి మరియు వారితో వచ్చిన సహాయకులకు మధ్యాహ్నం ఉచితంగా భోజన సౌకర్యం ఏర్పాటు చేసినాము. అలాగే పెద్దపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లోని అధిక వర్షాలకు నిరాశ్రయులు అయినా 25 మందికి లయన్ వేల్పుల ప్రశాంతి ఆర్ధిక సహాయం తో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయబడినది ఈ క్యాంపు లో రేకుర్తి హాస్పిటల్ సిబ్బంది ప్రభాకర్, లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు వేల్పుల రమేశ్, సెక్రటరీ లయన్ బోడకుంట రాంకిషన్, ట్రెజరర్ లయన్ మీసాల సత్యనారాయణ, రిజియన్ చైర్మన్ వేల్పూరి సంపత్ రావు, మీల్స్ ఆన్ వీల్స్ కన్వీనర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ కావేటి రాజగోపాల్, లయన్ కె. మహేందర్ రావు, లయన్ దొమ్మటి కనకయ్య, విమెన్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ బాధ్యులు ఎస్.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీ కి ఆపరేషన్ చేసిన డాక్టర్ తెల్లం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ డాక్టర్ కొరత ఉండగా గర్భిణీ స్త్రీ పురిటినొప్పులతో ఇబ్బంది పడుతుందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి రాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వెళ్లి గర్భిణీకి సంబంధించి రిపోర్ట్స్ పరీక్షించి వారికి ఆపరేషన్ చేయాలని డ్యూటీ డాక్టర్ తెలియజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆపరేషన్ చేసి పండంటి బిడ్డకు జన్మనిచ్చారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు,నర్సులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి...




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి లోని అమర్ చంద్ కళ్యణ మండపం లో లయన్స్ క్లబ్ అద్వార్యం లో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో పెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం ఆద్వార్యం లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల సంకల్ప్ కార్య క్రమం లో బాగంగా అవగాహన సదస్సు యేర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో బాగంగా జెండర్ స్పెషలిస్ట్ స్వప్నా, పైనాన్స్ లిట్రాసి స్పెషలిస్ట్ సంధ్యరాణి మాట్లాడుతు,, ఆడపిల్లల పట్ల లై%శీ%గీక వేది%శీ%పులు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయని అడపిల్లలకు భద్రతకరువు అవుతుందని, ఇలా%శీ%టి ధారుణాలు చేసె వారు ఎక్కువగా మన చుట్టే ఉంటారాని ఎవరిని నమ్మ వద్ద ని,జాగ్రతగా ఉండల ని,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి వివరించారు స%శీ%క్య రోజు రోజుకి తగ్గిపోతుందని,ఆడపిల్లల రేటును పెంచడానికి కేంద్ర ప్రభుత్వం, బేటీ బచావో బేటీ పడవో పతకం యేర్పాటు చేసారని చెప్తు, అత్యవసర సమయలలో హెల్ప్ లైన్ నంబర్లు.181,100,112,1098,104 వినియోగించు కోవలని చెప్పారు అలగే సినీయర్ సిటిజన్ లకు ప్రభుత్వం అండగ ఉంటుందని వారికి కేటాయించిన హెల్ప్ లైన్ నంబర్ అందరికీ తెలిసి ఉండలని పోషకా ఆహారం తీసుకొని అందరు ఆరోగ్యంగా ఉండలని, మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పతకాలు అందరు వినియోగించు కోవాలని, ప్రభుత్వ పతకాల పట్ల అందరికీ అవగాహన ఉండాలని, వివరించారు.

ఈ కార్యకారమం లో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్: వేల్పుల.రమేశ్, సభ్యులు మీసాల.సత్యనారాయన,కే. మహేందర్,శిరీష,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గౌడ గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్ల రూపాయలు కేటాయించాలి బోలగాని జయరాములు కేజీ కేస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 50 లక్షల గౌడ గీత కార్మిక కుటుంబాల అభివృద్ధికి సంక్షేమానికి 5000 కోట్ల రూపాయలను కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు.

తేదీ.23.07.2024 మంగళవారం రోజున ఆత్మకూర్ (యం) పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం ఆఫీసులో మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గారి అధ్యక్షతన మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జయరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిలో రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల జనాభా ఉన్నారని వారి అభివృద్ధి కోసం. సంక్షేమానికి ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వాలు కల్లుగీత గౌడ కుటుంబాలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని మాటల వరకే వారి ప్రకటనలను పరిమితమైతున్నాయని నిర్దిష్టంగా ప్రణాళిక బద్ధంగా వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేస్త లేవని విమర్శించారు. ప్రభుత్వాలను మార్చిన చరిత్ర గౌడ కల్లుగీత కార్మికులకు ఉన్నదని గత ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందున గీత కార్మికుల ఆగ్రహానికి గురి కావాల్సి వచ్చిందని ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వెంటనే వాటిని అమలు చేయాలని ప్రతి గీతా కార్మికుడికి మోటార్ బైక్ లు ఇవ్వాలని ప్రతి సొసైటీ కి 5 ఎకరాల భూమి ఇవ్వాలని కల్లుగీత వృత్తి లో ప్రమాదాల గురవుతున్న గీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలను ఐదు లక్షల రూపాయల నుండి 10 లక్షలు రూపాయలకు పెంచాలని నందనంలో నీర ఉత్పత్తి కేంద్రానికి నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి ప్రారంభించాలని గౌడ గీత కార్మికుల కుటుంబాల యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ప్రతి వ్యక్తికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం అందించాలని గీతా వృత్తి లో హైబ్రిడ్ తాటి ఈత చెట్లను ప్రభుత్వం అన్ని గ్రామాలలో సొసైటీలకు కేటాయించి నాటేలా చర్యలు తీసుకోవాలని జిల్లాలో ఉన్న పెండింగ్ ఎక్స్గ్రేషియాలను వెంటనే విడుదల చేయాలని గీత కార్మికులందరికీ సేఫ్టీమోకులు అందించాలని కోరారు ఇట్టి సమావేశంలో స్థానిక మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్ గారిని కల్లు గీత కార్మిక సంఘం ఆత్మకూరు మండల కమిటీ పక్షాన సత్కారం సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ మండల ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య మండల కోశాధికారి పంజాల నరసయ్య మండల నాయకులు నాతి రాజు. పంజాల సత్తయ్య కూరెళ్ళ సుభాష్ కోల రాములు. ముద్దసాని శంకరయ్య ముద్దసాని అంజయ్య దంతూరి యాదగిరి. దంతూరి ఎల్లయ్య. పంజాల. స్వామి. బస్వం వీరస్వామి. దంతూరి యాదగిరి. దంతూరి ఎల్లయ్య లగ్గాని లక్ష్మీనారాయణ. చెరుకు మల్లేశం మోగులగాని అంజయ్య. సుధాగాని మల్లేశం. బత్తిని నరేష్. నూనె ముంతల బిక్షపతి. కైరం నరసింహ. రాగటీస్వామి రంగస్వామి. బుడిగ వెంకన్న. పలుసం రాజు తదితరులు పాల్గొన్నారు

# గిరిజనజాతి మనుగడతో పాటు రాజ్యాధికార సాధనే లక్ష్యం

సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి
సేవాలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్
ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:



సేవాలాల్ సేన జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా సేవాలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన త్రిసభ్య కమిటీ ఆదేశానుసారం ఆగస్టు 9వ తేదీన జరుగు ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయవలసిందిగా సేవాలాల్ సేన సైనికులకు,అనుబంధ సంఘ నాయకులకు,మేధావులకు పిలుపు ఇవ్వడం జరిగింది.బంజారా జాతి కోల్పోతున్న సంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు మరియు జాతి మనుగడతో పాటు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన పనిచేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జి.ఓ నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాలలో అమలు చేయాలన్నారు.అలాగే నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని,తండా అభివృద్ధి బోర్డ్ ఏర్పాటు చేయాలని,పంచాయతీ పరిధిలో అన్ని శాఖల ఉద్యోగాలు గిరిజనులచే భర్తీ చేయాలని,మైదాన ప్రాంత గిరిజనుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రత్యేక ఎస్టి కమిషన్ మరియు ట్రైబల్ అడ్వైజర్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలను గౌరవించి మంత్రి పదవి కేటాయించి నామినేటెడ్ పదవులలో సముచిత స్థానాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా రాజు నాయక్,నర్మెట మండల అధ్యక్షుడు ధరావత్ రమేష్ నాయక్,సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహాన్,జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బానోత్ అశోక్,సోషల్ మీడియా ఇన్చార్జ్ అశోక్ నాయక్,నర్మెట్ట మండల ఉపాధ్యక్షులు సుమన్ నాయక్,దేవరుప్పుల మండల అధ్యక్షుడు భీకు నాయక్జిల్లా నాయకులు విజయ్ నాయక్,నర్మెట్ట మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య చరిత్రతో సినిమా

జిల్లా చైర్మన్ బాల్దే మల్లేశం అన్ని కుల సంఘాల కలయికతో సినిమా నిర్మాణంకర్రే శ్రీనివాస్ కౌన్సిలర్
ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:



తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అమరుడైన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా దొడ్డి కొమురయ్య సినిమాను నిర్మిస్తున్నామని, ఆయన పోరాట ప్రతిభను ప్రపంచానికి తెలిసేలా సినిమా తీయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సినిమా దర్శకుడు సేనాపతి తెలిపారు.మంగళవారం కురుమవాడలోని కురుమ సంఘం భవనం లో సినిమా నిర్మాణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా చైర్మన్ బాల్దె మల్లేశం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం అంటూ తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం తన ప్రాణాన్ని అర్పించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చిత్రాన్ని అన్ని కుల సంఘాల సహకారంతో నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.ప్రతి జిల్లా నుండి 30మంది సహ నిర్మాతలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చరిత్రను సమాజానికి తెలియజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటి జిల్లా చైర్మన్ బాల్దే మల్లేశం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశామని,అన్ని కులాల సహజత్వాన్ని చిత్రంలో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కర్రె శ్రీనివాస్ కౌన్సిలర్ మాట్లాడుతూ అన్ని కులాలు,మతాలను ఏకతాటిపైకి తెచ్చి దొడ్డి కొమరయ్య సినిమా తీయడమనేది ఒక చరిత్ర అన్నారు.ఈ సందర్భంగా సినిమా నిర్మాణానికి గాను సహ నిర్మాతలుగా రాపోతుల యాదగిరి( గిరి),నల్ల యాదగిరి, దిగోజు సాంబయ్య చారి,శాలివాహన కుమ్మరి సంఘం,ఐల రాములు చేరారు.అనంతరం జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.జిల్లా కో చైర్మన్ గా దిగోజు నరసింహ చారి,జిల్లా కన్వీనర్ గా రాపోతుల యాదగిరి ( గిరి),జిల్లా కో కన్వీనర్ గా నిడికొండ రాములు,కమిటీ సభ్యులుగా మైలారం వెంకటేశం ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జనగామ జిల్లా కార్యదర్శి జాయ మల్లేష్,రామగిరి సోమేశ్, జూకంటి శ్రీశైలం,కేమిడి ఉపేందర్,కడకంచి మధుసూదన్, ఎంద్రి వైకుంఠం,కౌడి శీను,దయ్యాల శ్రీను, మంగ బాలరాజు,మంగ రామకృష్ణ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.అనంతరం దొడ్డి కొమురయ్య సినిమాలో నటించేందుకు గాను నటీ నటులను ఎంపిక చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం జిపి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



వేతనాల పెంపు పర్మినెంట్ కు ఈ బడ్జెట్ లోనే ప్రకటన చేయాలి
సిహెచ్ లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి

ప్రజా గొంతుక / నల్లగొండ: గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, వేతనాల పెంపు పెర్మనెంట్ కు ఈ బడ్జెట్ శాసనసభ సమావేశాల్లోనే ప్రకటన చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్ లో గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా విస్తృత సమావేశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతపాక వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్ల నిర్వహణ పన్నుల వసులు తదితర పనులు నిర్వహిస్తున్నారని మేము అధికారంలోకొస్తే గ్రామ పంచాయతీ కార్మికుల కనీస వేతనాలు పెంచుతామని, అర్హత కలిగిన వారిని పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చారని వాటి అమలుకు ఈ బడ్జెట్ శాసనసభ సమావేశాలలో తగిన ప్రకటన చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా కష్టాలు పోతాయని ఆశపడ్డారని, కానీ కార్మికులకు వారి సమస్యలు పరిష్కారం కాకపోగా మరింతగా పెరిగాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి గ్రామపంచాయతీ కార్మికుల పైన ఏమాత్రం ప్రేమ ఉన్న మల్టీపర్పస్ వర్కర్స్ తో సంబంధం లేకుండా అందరికీ వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పుగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని, బిల్ కలెక్టర్ కారోబార్లకు ప్రత్యేక హెూదా కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.నల్గొండ జిల్లాలో కార్మికులను తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, పోలే సత్యనారాయణ,యూనియన్ జిల్లా నాయకులు ఎన్ నరసింహ, జి.ఆశీర్వాదం,పి సర్వయ్య, మంద ఎల్లయ్య,ఏ కోటయ్య, ఊరేప్రభాకర్, ఏర్పుల సైదులు,యాదమ్మ, నాంపల్లి నరేష్,కాసర్ల స్వప్న,వడ్డే గాని యాదయ్య, సుధాకర్, రామలింగయ్య, కొండేటి నరసయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కొమురయ్య ఘన నివాళి



టి జి పి ఎ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో గంగారపు కొమురయ్య సోమవారం రాత్రి మృతి చెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టీజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు వెళ్లి కొమురయ్య మృతదేహానికి పూలవాలవేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా తమ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి దుఃఖంలో ఉన్న వారికి ధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో కోడిపాక కృష్ణమూర్తి గంగార రమేష్ రామ్మూర్తి గంగారం రాజు రామ్ చందర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# రైతు బీమా కోసం దరఖస్తు చేసుకోవాలి.

ప్రజగొంతుక న్యూస్ గుర్రంపోడు..



రైతు బీమా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవ రెడ్డి అన్నారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ యేడాది జూన్ వరకు ధరణి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని కొత్తగా భూమి పట్టధారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా కోసం దరాకాస్తు చేసుకోవాలని ఈ ధరకాస్తు కు రైతుల యొక్క పట్ట ధారు పాసుపుస్తాకం ఆధార్ కార్డు జీరాక్స్ నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లతో రైతు బీమా ధరకాస్తు పారం నింపి వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలని తెలిపారు ఈ పక్రియ ఆగస్ట్ ఐదోవ తేది వరకు కొనాగుతుందని తెలిపారు

# ప్రధాని నరేంద్ర మోడీ వల్లనే దేశం అభివృద్ధి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం చౌటుప్పల ఎస్ వఎం రెడ్డి ఫంక్షనల్ లో నిర్వహించడం జరిగినది. జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథిగా రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ విచ్చేయడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దిశా నిర్దేశం చేయడం జరిగినది మూడవసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి చెందుతుందని అందులో మనం భాగస్వాములం కావాలని కోరనైనది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు గారు ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటే మొగులయ్య కడగంచి రమేష్ దోనూరు వీరారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్ ప్రధాన కార్యదర్శి ఎంన్నాం శివ మహేందర్ ఊట్కూరి అశోక్ దూడల బిక్షం మండల అధ్యక్షులు చినుకుని మల్లేశం మున్సిపాలిటీ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు ఆలయ చిరంజీవి బత్తుల జంగయ్య దాసోజు బిక్షమాచారి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి వనం ధనుంజయ కడారి ఐలయ్య ఉబ్బు బుచ్చయ్య కట్ట కృష్ణ కరెంకొండ అశోక్ దిండు భాస్కర్ పబ్బు వంశి రాష్ట్ర జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్ పైన బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు గుంట్రు కృష్ణ యాదవ్ స్పందన

ప్రజా గొంతుక జులై 23 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు గుంట్రు కృష్ణ యాదవ్ కేంద్ర బడ్జెట్ పైన తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఆశించినందుకు దక్కింది శూన్యం అని.రూ 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారు.బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం.తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే అని కృష్ణ యాదవ్ వాక్యనిచ్చారు.

# వైద్య ఆరోగ్య శాఖ



అడిషనల్ డెరైక్టర్ ముంపు గ్రామాల లో పర్యటన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ డెరైక్టర్ డాక్టర్ అమర్ సింగ్సత్యనారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించారు.గోదావరి వరదల ప్రభావిత ప్రాంతాలు,ముంపు గ్రామాల లో పారిశుధ్యం,త్రాగు నీరు సరఫరా,జ్వరాలు, ఆసుపత్రి లో తగిన మందులు తనిఖీ చేసినారు.అత్యవసర మందుల అందుబాటు,దగ్గరలో కాన్పు సమయం వున్న గర్భిణీ స్త్రీల ను,భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలింపు,గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డాక్టర్ దివ్య నయన ను ఆదేశించారు.వీరి వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్,జిల్లా ప్రోగ్రాం అధికారులు,డాక్టర్ బాలాజీ నాయక్,డాక్టర్ చైతన్య,డాక్టర్ స్పందన,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు





ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర పట్టణంలో లైఫ్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్బి ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు నిడమనూరు వంశీకృష్ణ కోటా డేవిడ్ ఆదిమూలం శ్రీనివాసరావు కోన నరసింహారావు దూదేకుల జానీ మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ కె పి ఉపరితల గని ఏఐటియుసి ఫీట్ సెక్రెటరీల నియామకం



ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ మంగళవారం ఆర్కేపీ ఉపరితల గని కార్మికుల సమస్యలపట్ల ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి అక్బర్అలీ నేతృత్వంలో గేట్ మీటింగ్ ఏర్పాటు చేసినారు ఈ సమావేశం లో సింగరేణి కి నూతన బావులను కేటాయించాలని అలాగే ఆర్కేపీ ఉపరితల గని ఎక్సటెన్షన్ ప్రాజెక్ట్ కి త్వరగా పర్మిషన్ రావడం కోసం కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని కలిసాం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాబాలను ప్రకటించాలని డిమాండ్ చేసినామని పేర్కొన్నారు ఆర్కేపీ ఉపరితల గని ఏఐటియుసి నూతన కమిటీ ని కార్మికులకు కార్మికులకి పరిచయం చేసినారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు నూతన పిట్ సెక్రటరీగా రామకృష్ణా అసిస్టెంట్ పిట్ సెక్రటరీ రాజ్ కుమార్ ని శాలువ తో సన్మానించినారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ రామకృష్ణపూర్ అసిస్టంట్ బ్రాంచి కార్యదర్శి ఇప్పకాయల లింగయ్య సిద్ధం బాపు, ఎం వెంకటేశ్వరరెడ్డి, కె సుదర్శన్ పరందామయ్య, ఎం బాల్ రెడ్డి ఏఐటియుసి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏసీపీని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డిని బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య , రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, దయ్యాల కుమారస్వామి, రాంరెడ్డి మర్యాద పూర్వకంగా మంగళవారం రోజున కలిసినారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మీట్ యువర్ యస్.పి కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ//జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ పోలీసు స్టేషన్లో అందుబాటులో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించే దిశగా 24.07.2024నాగార్జున సాగర్ పోలీసు స్టేషన్లో ఉదయం 10.00 గంటలకు మీట్ యువర్ యస్పి కార్యక్రమాన్ని నిర్వహించానున్నారని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. బాధితుల యొక్క ఫిర్యాదులను పోలీసు స్టేషన్లలోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ఆ మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యల గురించి ఎస్పిని స్వయంగా కలిసి దరఖాస్తులు సమర్పించేందుకు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వలిగొండలోని. గ్రామాలలో అన్ని

# సమస్యలే




సిరిపంగి స్వామి

వలిగొండ జులై 23 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని అన్ని గ్రామాలలో సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని సిపిఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి అన్నారు సోమవారం మండలంలోని సుంకిశాల గ్రామపంచాయతీ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అలాగే వలిగొండ కేంద్రంలో సమస్యలపై వలిగొండ గ్రామపంచాయతీ కార్యదర్శి కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు మండలంలోని దాదాపుగా అన్ని గ్రామాలలో సమస్యలు ఉన్నాయని ప్రభుత్వ అధికారులు వెంటనే చొరవ చూపి సమస్యలు లేకుండా చేయాలని ఆయన అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి ముత్యాలు కొండే కిష్టయ్య వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాస్ నరసింహ గూడూరు వెంకట నరసింహారెడ్డి వేముల లక్ష్మయ్య మంగ బాలయ్య జ్ఞానబోయిన యాదగిరి ఎండి సాహిద్ పప్పది సత్తయ్య పోలపల్లి పెద్దస్వామి కాటపల్లి వెంకటేశం నార్త్ పల్లి ఎల్లయ్య మొగిలిపాక యాదయ్య మొగిలిపాక స్వామి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## మొక్కలను తల్లితో సమానంగా చూసుకోవాలి: .....

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,
వనపర్తి :ప్రజా గొంతుక



వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ పేర్కొన్నారు. చెట్లు లేకపోతే భవిష్యత్తులో దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రకృతిని పరిరక్షించుకునేందుకు అందరూ ముందుకు రావాలి వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మొక్కలు నాటారు. చెట్లు ఉంటే వర్షాలు పుష్కలంగా కురుస్తాయన్న విషయాన్ని గ్రహిస్తే భవిష్యత్తు తరాలకు మనం మంచి చేసిన వాళ్లమవుతామని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఈ విషయం గుర్తు పెట్టుకోవాలని సూచించారు.చెట్లు, అడవులు లేకపోతే వర్షాలు పడక, పంటలు పండక చాలా దుర్భర పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందని వివరించారు. నాటిన మొక్కలను తల్లితో సమానంగా కాపాడుకోవాలనిసూచించారు. ప్రకృతిని పరిరక్షించుకునేందుకు అందరూ ముందుకు రావాలన్నారు.ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవతి వనపర్తి డిఎస్పి జై వెంకటేశ్వరరావు డి సి ఆర్ బి డి ఎస్ పి శ్రీ కృష్ణ కిషోర్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ శ్రీ పుట్టపాకుల మహేష్ కౌన్సిలర్లు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ ముని సి సి ఎస్ సి ఐ శ్రీ రవి పాల్ వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం జిల్లా ఎస్ఐలు పోలీస్ సిబ్బంది మరియు వనపర్తి లారీ అసోసియేషన్ వారు ఆటో అసోసియేషన్ వారు అనూస్ కాలేజీ మరియు మైనార్టీ గురుకుల కాలేజీ వివిధ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద కుటింబాన్ని ఆదుకున్న విప్లవ కూమార్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ 16వ వార్డు నాయకులు కోట్ల సుధాకర్ తండ్రి కోట్ల వెంకయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు చౌటుప్పల్ మాజీ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏఐసిసి మల్లికార్జున కార్గేకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

పరిగి శాసనసభ్యుడు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గేకి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్ మోహన్ రెడ్డి, వారితోపాటు మహారాష్ట్ర పిసిసి అధ్యక్షుడు నానా పటోల్ ఉన్నారు ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి రైతు రుణమాఫీ మరియు తదితర అభివృద్ధి పనుల గురించి మల్లికార్జున కార్గే తో చర్చించారు గత శాసనసభ ఎన్నికల్లో నాన్న పటోల్ తెలంగాణ రాష్ట్రంలో పర్యటించాడాన్ని గుర్తుచేసుకుంటూ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విజయం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రకటించే హక్కు స్మితసభర్వాల్ కు లేదు

ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదు.. వికలాంగుల ప్రతిభ ముందు స్మిత సభర్వాల్ ప్రతిభ ఎంతవికలాంగులను అవమానించిన స్మిత సభర్వాల్ కు ఐఏఎస్ గా కొనసాగే హక్కు లేదు వికలాంగులకు క్షమాపణ చెప్పే వరకు ఉద్యమం ఎన్ పి ఆర్ డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్మిత సబర్వాల్ పై కేసు నమోదు చేయాలని పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి కి పిటిషన్ ఇవ్వడం జరిగింది వికలాంగుల సంఘానికి మద్దతుగా స్మిత సబర్వాల్ ని అంటేనే అరెస్టు చేయాలని డీఎస్పీని కలిసిన పిఎస్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



వికలాంగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రకటించే హక్కు స్మిత సభర్వాల్ కు ఎక్కడిదని,వికలాంగులను కించపరిచే విదంగా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సబర్వాల్ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షుడు దశరథం పి ఎన్ పి ఎస్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ వి ఆంజనేయులు భాజపా టౌన్ సెక్రెటరీ గారి మద్దతుతో పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి కి ఎన్ పి ఆర్ డి వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిటిషన్ ఇవ్వడం జరిగిందలిఈ సందర్భంగా అధ్యక్షుడు జె దశరథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా చెలామణి అవుతూ వికలాంగులకు కేంద్ర ప్రభుత్వ సర్వీస్లలో రిజర్వేషన్స్ అవసరం లేదని ప్రకటించడం ఆమె అహంకారంకు నిదర్శనం అన్నారు.కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్ట్ తీర్పులు ఉన్నాయనే విషయం తెలియకుండా ఐఏఎస్ ఎలా అయ్యారని ప్రశ్నించారు.ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదని అంగవైలక్యం కలిగిన అనేక మంది సమాజంలో అద్భుతలు సృష్టిస్తున్న విషయం గుర్తించుకోవాలని అన్నారు.వికలాంగుల మనోభావాలు దెబ్బతినెలా ప్రవర్తించిన స్మిత సభర్వాల్ వెంటనే వికలాంగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.వికలాంగుల హక్కుల చట్టం 2016 యొక్క మార్గదర్శక సూత్రాలైన సమానత్వం మరియు వివక్ష కు వ్యతిరేకంగా ఆమె ట్విట్టర్లో ప్రకటించడం జరిగిందని అన్నారు.ముంబైకి చెందిన ఆంకాలజిస్ట్ డాక్టర్ సురేష్ అద్వానీ వికలాంగుడు అయినా వృత్తిలో విజయం సాధించిన విషయం గుర్తించాలని అన్నారు. లూయిస్ బ్రేయిలీ, స్టీఫెన్ హకింగ్, హెలెన్ కెల్లర్ వికలాంగులు అయినప్పటికీ సమాజం కోసం కృషి చేసినరనే విషయం గుర్తించాలని అన్నారు. హిరసింఘాల్ అంగవైకల్యం ఉన్న ఐఏఎస్ టాపర్గా నిలిచారాని అన్నారు.వికలాంగుల ప్రతిభ గురించి ఏసీ రూములో కూర్చునే స్మిత సభర్వాల్కు ఏమి తెలుసనీ అన్నారు. అలాగే ఆమె మానసికంగా ఐఏఎస్ హెూదాకు సరిపోరని దుయ్యబడ్డారు అలాగే వారి కుటుంబంలో ఎవరైనా వికలాంగులు ఉంటే ఆమెకు వారి విలువ తెలిసేదని అన్నారు వికలాంగుల పట్ల ఆమెకున్న సంకుచిత మానసత్వం బయట పడిందని అన్నారు.ఐఏఎస్ లు ఫీల్డ్ వర్క్ చేయాలని, వికలాంగులు ఐఏఎస్ అయితే ఫీల్డ్ వర్క్ చేయలేరని ప్రకటించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అంగవైకల్యం శరీరానికే తప్ప ప్రతిభకు కాదని, వికలాంగులు అనుకుంటే ఏదైనా సాధిస్తారని అన్నారు. వికలాంగులను కించపరిచే విదంగా మాట్లాడిన ఆమెపై 2016 ఆర్ పి డబ్ల్యు డి చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎస్ గార్లు వెంటనే స్పందించి ఆమెపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ ఉన్నత అధికారులు స్పందించి సుమోటగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పి ఎన్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ,భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21కి భిన్నంగా స్మిత సభర్వాల్ వ్యాఖ్యలున్నాయని అన్నారు.వికలాంగులకు రిజర్వేషన్స్ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దాన్ని కాదనే హక్కు ఆమెకు ఎక్కడిదాని ప్రశ్నించారు. వికలాంగులు ఒంటరి కాదని, వారి జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందాన్నారు.వికలాంగులను ఆదరించాల్సిన ఐఏఎస్ వారి మనోభావాలు దెబ్బ తినే విదంగా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. రిజర్వేషన్లపై ఆమె వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు.స్మిత సభర్వాల్ కు కనీస సామజిక స్పృహ లేదని అన్నారు.సురేష్ ఆంజనేయులు భాజపా పరిగి టౌన్ కార్యదర్శి గార్లు మాట్లాడుతూ వికలాంగులను అవమానించిన ఐఏఎస్ అధికారి స్మిత సభర్వాల్ కు ఐఏఎస్ గా కొనసాగడం దురదృష్టకరమణి అన్నారు. సమాజంలో ఆదర్శంగా ఉండాల్సిన అధికారి వికలాంగులను అవమాన పర్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.వికలాంగులకు సమర్థ్యం తక్కువగా ఉంటుందని చెప్పడం ఆమె అవివేకనికి నిదర్శనం అని అన్నారు.స్మిత సభర్వాల్ మాటలు చూస్తుంటే ఆమె మానసిక పరిస్థితిపై అనుమానం వస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో వై నర్సింలు ఎన్ పి ఆర్ డి మండల అధ్యక్షులు పి సత్తెమ్మ మండల కార్యదర్శి అనంతలక్ష్మి సుదర్శన్ బిజెపి మీడియా ఇంచార్జ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు లోబడి పని చేయాలి



జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ........

ప్రైవేట్ ఆసుపత్రులు, దయజ్ఞస్టిక్ సెంటర్ల పి. సి .పి యాక్ట్ 1994 కు లోబడి పని చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. నిబంధనలకు అనుగుణంగానే కొత్త రిజిస్ట్రేషన్లు, రెన్యువల్ చేయడం జరుగుతుందని తెలిపారు మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వనపర్తి జిల్లాలో కొత్తగా ఆసుపత్రులు, ఉన్న వాటికి రెన్యువల్ అనుమతులు మంజూరు చేసేందుకు జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అధ్యక్షత వహించారు. కొత్తగా 3 ప్రైవేట్ ఆసుపత్రులు, 5 క్లినిక్ లు, మిగిలినవి రెన్యువల్ కు కలుపుకొని 23 దరఖాస్తులు, కొత్తగా ఆయుష్ క్లినిక్ లో కొరకు 9 దరఖాస్తులు రాగా వాటిని నిబంధనల మేరకు సమర్పించిన డాక్యుమెంట్లు, ఫోటోలను కమిటీలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ గర్భస్థ శిశువు స్కానింగ్ చేయడానికి పి.సి.పి యాక్టు 1994 ను పాటించాలని సూచించారు. లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆసుపత్రుల ప్రతిపాదనలు తిరస్కరించి నిబంధనలకు లోబడి ఉన్న 15 ఆసుపత్రులకు కమిటీ ద్వారా ఆమోదం తెలిపారు. ఆయుష్ క్లినిక్ కు వచ్చిన 9 ప్రతిపాదనలకు కమిటీ ఆమోదం తెలిపింది కమిటీ మెంబర్ కన్వీనర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్, డా. భాస్కర్ ప్రభాత్, ఇతర డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం

జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధుల కేటాయింపు సరిగా లేదని అన్నారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం బడ్జెట్లో మోడీ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. మోడీకి ఆదాని, అంబానీ మీద ఉన్న ప్రేమ రాష్ట్రం పైన లేదని మండిపడ్డారు. నిరుద్యోగులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి

అర్హులైన రైతులందరు రైతు భీమా చేసుకోవాలి.
జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



ప్రజాగొంతుక,చౌడాపూర్:వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మంగళవారం రోజున చౌడాపూర్ మండలంలోని విఠలాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ ఆధారంగా పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలంలో వేస్తున్న పంటలను తప్పకుండా రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర సర్వేనెంబర్ ప్రకారంగా నమోదు చేసుకోవాలని తెలిపారు.పత్తి మొక్క జొన్న ఆయా పంటలను పరిశీలించి తగిన మోతాదులో తగిన విధంగా రసాయన ఎరువులు,మందులు వాడుకోవాలని సూచించారు.అధిక వర్షాల వలన నేలలో భాస్వరం లోపం ఏర్పడి మొక్కలు ఊదా రంగులోకి మారే అవకాశం ఉంటుంది.అందువలన వర్షాలు నిలిచిన తర్వాత 5 గ్రాఎం 19-19-19 లేదా 20 గ్రాఎం డిఎపి మందును లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలి. పంట తెగుళ్లను నివారించుటతెగుళ్లను నివారించుటకు 3గ్రాఎం కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 2గ్రాఎం కార్బన్ డిజమ్ం మ్యాన్కోజెట్ మందును లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు.వరి నారులలో కూడా రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు.అర్హులైన రైతులందరు రైతు భీమా చేసుకోవాలి.అర్హులైన రైతులందరూ వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు భీమా చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్,ఎరువుల దుకాణాల యజమానులు నర్సింహా,వెంకటేష్,పవన్ రెడ్డి,గ్రామ యూవకులు సురేష్ అంజయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పల సమస్యల పైన అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు........

వనపర్తి లోని పలు సమస్యలపై అధికారులకుప్రజాప్రతినిధులకు సంవత్సరాలుగా వినతి పత్రాలద్వారావిన్నవించుకున్నా వారు సమస్యలపై స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడాన్ని ఖండిస్తూ మీకు ఈ వినతి పత్రం అందిస్తున్నాము.

పాలిటెక్నిక్ కళాశాల భవనం మరమ్మత్తులు, పాత బస్టాండ్ ఓపెన్ చేసి అక్కడున్న పూల షాపు వారికి జీవనోపాధి కల్పిస్తూ. మిగిలిపోయిన రోడ్డు వెడల్పు చేయాలని, అవినీతి అక్రమాలు చేస్తున్న అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలని, అప్పనంగా మున్సిపల్, మరియు హాస్పిటల్ కు సంబంధించిన పాత సామాన్లు అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అఖిలపక్ష ఐక్యవేదిక పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదుచేసినపట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ ఈరోజు మీకు వినతి పత్రాన్ని సమర్పించడం జరుగుతున్నది. అలాగే వర్గ విభేదాలతో అభివృద్ధి కుంటి పడుతుందని వాటిని కూడా నివారించి ఏకతాటిపై వచ్చి అభివృద్ధికి పాటుపడాలని లేని ఎడల ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి మరియు హైకోర్టుకు పిల్ వేస్తామని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది.

అన్ని కుల సంఘాలతో అన్ని పక్షాలతో మాట్లాడిన తర్వాత ఆగస్టు 15 తర్వాత నిర్ణయం తీసుకుని పై పనుల మొదలు పెట్టకుంటే ధర్నాలు దీక్షలు చేపడతామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొంటున్నారు.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ తో పాటు టీ.జే.ఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా, రాష్ట్ర తెలుగు యువత నాయకులు కొత్త గొల్ల శంకర్, సిపిఐ నాయకులు రమేష్, నాయకులు బొడ్డుపల్లి సతీష్, గౌని కాడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

నష్టపోయిన పంటలను వెంటనే అంచనా వేయాలని కలెక్టర్ కి ఆదేశం

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మంగళవారం చెన్నూరు నియోజకవర్గం కోటపల్లి మండలంలోదేవులవాడ గ్రామంలో వర్షాలకు బురదమయమైన రోడ్లను చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. ఎడ్ల బండి గ్రామంలోని పలు వీధులను పరిశీలించినారుగ్రామంలో రోడ్లకు 12లక్షల రూపాయలు నిధులు మంజూరు అధికారులతో మాట్లాడి మంజూరు చేసినారుకోటపల్లి మండలం అన్నారం గ్రామ శివారులో ప్రాణహిత



ఉప్పొంగడంతో నష్టపోయిన మునిగి నష్టపోయిన పంట పొలాలను పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు అన్నారం, శీర్ష, జనగామ, సుపాక, వెంచపల్లె గ్రామాల్లో కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో పంటలు నష్టం మంత్రి తో కాళేశ్వరం కి సంబంధించిన అన్ని గేట్లు బ్యారేజ్ గేట్లు ఏక్కడ మూసి లేవు కానీ నష్టం వాటిలిందని తెలియజేసినారుకలెక్టర్ కి పంట నష్టం పై అంచనా వేయాలని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి.. రైతులకు లక్ష రుణమాఫీ త్వరలోనే రైతులకు రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వనుందనివరదలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఈ సందర్భంగా పేర్కొన్నారు

## చౌడాపూర్ మండలం లోని పిఓపి లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించండి



ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాగొంతుక,చౌడాపూర్: మంగళవారం రోజున చౌడాపూర్ మండల కేంద్రాని సందర్శించిన వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్,ఆర్ డి ఓ వాసు చందర్ కి మరియు మండల తాసిల్దార్ ప్రభువులు కి వినతి పత్రాలు అంద చేసిన చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.మండల పరిధిలోని ఉన్న ప్రోబిటెడ్ ఆఫ్ ప్రాపర్టీస్ (పిఓపి) లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించండి అని అధికారులకు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమం లో చౌడాపూర్ మండల అధ్యక్షుడు ఏల్పటి అశోక్ కుమార్,మాజీ జడ్పీటీసీ రాందాస్,చాకల్ పల్లి మాజీ సర్పంచ్ శేఖర్,చెవ్వ యాదయ్య,సలీమ్,వెంకటయ్య గౌడ్,వెంకట్,గోపాల్,మండల ప్రజలు పాల్గొన్నారు.

## కూనమనేని సాంబశివరావును కలసిన ఉద్యమకారుల ఫోరం నాయకులు




రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్
భువనగిరి జూలై 23 ప్రజా గొంతుక ప్రతినిధి

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావును మంగళవారం హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలసి ఉద్యమకారుల సమస్యలు ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో ప్రస్తావించాలని విజ్ఞప్తి చేశారు కూనమనేని సాంబశివరావు సానుకూలంగా స్పందించి తప్పకుండా ఉద్యమకారుల సమస్యలు అసెంబ్లీలో మాట్లాడతానని అన్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఇంద్ర కుమార్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలు వరదలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సిరువంచ బ్రిడ్జి ప్రాణహిత వరద ఉదృతి పరిశీలించిన
పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మంగళవారం రామగుండం కమిషనర్ (సి పి)ఎం కోటపల్లి మండలంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణహిత, గోదావరి వరద నీటితో ఉదృతంగా ప్రవహిస్తుంది కావున అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జోన్ కోటపల్లి మండలం లోని అంతరాష్ట్ర సరిహద్దు బ్రిడ్జ్, అర్జున్ గుట్ట వద్ద ఉన్న ఫెర్రి పాయింట్ సందర్శించి ప్రాణహీత వరద ఉదృతి ని పరిశీలించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ.గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రాణహిత వరదల వలన తలెత్తిన పరిస్థితులను పర్యవేక్షించి పరివాహక ప్రాంత చుట్టుపక్కల ఉన్న గ్రామాలు ఎంతవరకు సురక్షితంగా ఉన్నాయి ఎలాంటి అవసరమైన సహాయ చర్యలు అందించేందుకు తెలుసుకోవడం కోసం ఈ ప్రాంతాలను సందర్శించినట్లు తెలిపారు. వరదల వలన ఇబ్బంది ఏర్పడిన సమయంలో రక్షణ చర్యలు చేపట్టేందుకు వెంటనే స్పందించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా కాపాడడం కోసం శిక్షణా పొందిన సిబ్బంది తో పాటు ఒక వాటర్ బోటు, వివిధ రక్షణ పరికరాల ద్వారా కూడిన డిడిఆర్ఎఫ్ (డిస్టిక్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) పోలీసు టీమ్ ఎల్లపుడు అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు. పలు చోట్ల లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరడం, లో లెవెల్ బ్రిడ్జ్ లు మునిగి రహదారుల పై నుండి వరద ప్రవహించడం వలన రవాణా రాకపోకలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ముంపునకు గురైన ప్రజలు ఎవ్వరూ అధైర్య పడవద్దని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసువారి సహాయం పొందాలని విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల, వరదల వలన ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సీపీ అధికారులను ఆదేశించారు. అత్యవసరమ యితే తప్ప బయటకి రావద్దని ఉదృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లుతున్న వరద నీటిని, జలపాతం లను, చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. సీపీ శ్రీనివాసులు వెంట మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సై ఎస్ కృష్ణయ్య




ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూర్ మండల పరిధిలో కొరటికల్ గ్రామంలో మంగళవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎస్సై ఎస్ కృష్ణయ్య ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై ఎస్ కృష్ణయ్య మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని చెప్పారు సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు సోషల్ మీడియా ప్రభావం చదువులకు అడ్డంకిగా మారిందని వీటికి దూరంగా ఉండాలన్నారు యువత గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు బాల్యవివాహాలు మూడమకాలు నేరమని తల్లిదండ్రులు బాల్యవివాహాలు వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని తెలిపారు ద్వి చక్ర వాహనాలు నడిపేవారు ధరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రణ ప్రధానోపాధ్యాయుడు డి వెంకన్న ఉపాధ్యాయులు చిన్నం స్వామి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మరింత మెరుగైన,నాణ్యమైన విద్యుత్ సరఫరా....

సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి వినియోగదారులకు మరింత మెరుగైన,నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే లక్షంగా పెద్దపల్లి సర్కిల్ పరిధిలో కెపాసిటర్ బ్యాంకులు 64 నెంబర్స్ పెట్టినట్లు సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ తెలిపారు ఇంకను 2 కెపాసిటర్ బ్యాంకులు పెట్టనున్నట్లు వివరించారు,వోల్టేజ్ లో హెచ్చు తగ్గులు లేకుండా ఎంతగానో కెపాసిటర్ బ్యాంకులు ఉపయోగపడుతాయని అన్నారు కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం వలన సబ్ స్టేషన్, లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్ లోడ్ కాకుండా నియంత్రస్తున్నదన్నారు,సబ్ స్టేషన్ లలో1.ఎం విఏఆర్,2. ఎం విఏఆర్ కెపాసిటర్లు పెడుతున్నామని,అలాగే 11 కెవి లైన్లలో 600 కెవిఆర్ కెపాసిటర్లు అమర్చడం వలన పవర్ ఫాక్టర్ మెరుగు పడుతుందని అన్నారు . వ్యవసాయ పంపుసెట్లకు, పారిశ్రామిక ఫీడర్లకు లో వోల్టేజ్ వలన మోటార్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతాయన్నారు విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టరీ ఘననీయంగా మెరుగు పరచడానికి కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతున్నాయని అన్నారు . టెక్నికల్ నష్టాలు ఘననీయంగా తగ్గుతాయాని, పరికరాల మన్నిక కూడా చాల కాలం పెరుగుతుందని పారిశ్రామిక వినియోగదారులకు కెపాసిటర్లు పెట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నామని వీటివలన ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతు రుణమాఫీ అందచేసిన సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి

ప్రజాగొంతుక న్యూస్//భీమాదేవరపల్లి



భీమదేవరపల్లి మండలం లోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘంలో, రూ.లక్ష లోపు రుణమాఫీ 2698 సంఘ సభ్యులకు రూ.16,36,16,094.00 కోట్లు ఆయా సభ్యుల ఖాతాల్లో జమ చేసి, రుణమాఫీ డబ్బులను సోమవారం మరియు మంగళవారం రోజులలో నగదు రూపంలో సంఘ అధ్యక్షుడు అగిలిరెడ్డి ప్రవీణ్ రెడ్డి చేతులకు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి జి. నాగేశ్వర్ రావు, సంఘ జనరల్ మేనేజర్ యం. రాం రెడ్డి సహకార సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్



ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కోసమే బడ్జెట్ పెట్టినట్లు ఉందని విమర్శించారు. వాళ్ల ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే రెండు రాష్ట్రాలకు కేటాయింపులు చేశారని మండిపడ్డారు.మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. విభజన చట్టం గురించి చాలసార్లు ప్రస్తావించారు కానీ తెలంగాణ అన్న పదం కూడా వాడలేదని ధ్వజమెత్తారు. హైదరాబాద్ మినహా ఉమ్మడి 9 జిల్లాలు వెనుకబడిన జిల్లాలుగా గుర్తించినప్పటికి తెలంగాణకు కేటాయింపులు లేవని.. ఈవిషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించడంలో తమకు అభ్యంతరం లేదు, కానీ తెలంగాణకు కేటాయింపులు లేకపోవడం బాధాకరమని చెప్పారు. పాలమూరు జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తిచేయాలని సీఎం, మంత్రులు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని అన్నారు.

విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీల ప్రస్తావన లేకపోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని, ఇద్దరు మంత్రులు ఉన్నారు అయిన తెలంగాణకు దక్కింది ఏం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి బుద్ధిచెప్పాలని అన్నారు. తెలంగాణ హక్కుల సాధనకు అందరూ ఎంపీలు కలిసికట్టుగా పోరాడేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ హక్కుల సాధనకు అలుపులేని పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# చెన్నారం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం రేవల్లి:-



చెన్నారం రైతు వేదికలో రైతులకు రైతు నేస్తం కార్యక్రమం ద్వారా నేరుగా శాస్త్రవేత్తలతో దూర దర్శిని ద్వారా ప్రత్తి పంటలు ప్రస్తుతం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు మరియు చీడపీడల నివారణ పై అవగాహన కల్పించడం జరిగింది ముఖ్యంగా ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఉధృతి గమనించిన వెంటనే రైతులు పిప్రోనిల్ రెండు మిల్లీలీటర్లు లీటర్ నీటికి మరియు వేప నూనె ఐదు మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తి పంటలో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు నీటిని తీసివేయాలి లేనిచో పత్తి పంట ఎర్రబడి ఎదుగుదల తగ్గిపోతుంది వివిధ పంటలలో రైతుల అడిగిన ప్రశ్నలను శాస్త్రవేత్తలు నివృత పరిచారు వై.ఎఫ్.ఏ-కె.వి.కే చెన్నారం గ్రామంలోని రైతువేదికలో "సమీకృత పోషకాల నిర్వహణ పద్ధతులపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ నిపుణురాలు డా.జి.భవానీ సమగ్ర పోషకాల నిర్వహణ విధానాల భావన మరియు ప్రాముఖ్యత గురించి మాట్లాడారు ఎఫ్.వై.ఎం పచ్చిరొట్ట ఎరువులు జీవ ఎరువులు మరియు వర్మీకంపోస్ట్ యొక్క ప్రాముఖ్యత మరియు వినియోగం గురించి కూడా ఆమె మాట్లాడారు ఇందులో భగంగా రైతు స్థాయిలో వర్మికన్స్ప్ట్ ఉత్పత్తిని చేపట్టాలని ఆమె రైతులను ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో ఏ.డి.ఏ చంద్రశేఖర్ ఏ.ఓ వెంకటేష్ ఏం. ఏ.ఓ అనిల్ కుమార్ ఏ.ఈ.ఓ ఫిరోజ్, కే.వి.కే శాస్త్రవేత్త భవాని గారు వివిధ గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నారు

## సొంత నిధులతో బోరు వేయించిన సిద్దు రెడ్డి

సిద్దు రెడ్డిని శాలువతో సత్కరించిన ఆరో వార్డు కౌన్సిలర్ వై కుమార్

ప్రజా గొంతుక/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో తాగునీటి ఎద్దడి నివారించేందుకు మానవత దృక్పథంతో సొంత నిధులతో బోరు వేయించడం జరిగింది. మంచినీటి సమస్యను తీర్చడానికి కృషి చేసిన సిద్దు రెడ్డి ను 6వ వార్డు కౌన్సిలర్ వై కుమార్ పలువురు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించి పూలమాలలతో సత్కరించారు.

# కేంద్ర బడ్జెట్లో బిజెపి ప్రభుత్వం తెలంగాణకు "గాడిద గుడ్డు

కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు....

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో మరోసారి గుండు సున్నా దక్కింది16 స్థానాలు ఉన్న ఏపీ, బిహార్కు నిధులు దక్కాయి తెలంగాణలో మాత్రం ఏం జరిగిందో ప్రజలు గమనించాలి ఏపీకి ఎక్కువ నిధులు ఇచ్చినందుకు మాకు బాధలేదు సోదర రాష్ట్రంగా ఏపీ బాగుండాలని కోరుకుంటున్నాంకానీ మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడడం బాధాకరంఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంపేరు చెప్పారు కానీ..తెలంగాణ డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు. తెలంగాణ కు "గాడిద గుడ్డే" అన్న చందంగా కేటాయింపులు ఉన్నాయని కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోదీకి ఆదాని అంబానీ ల మీద ఉన్న ప్రేమ "తెలంగాణ" పై లేదనడానికి ఇదే నిదర్శనం అన్నారు. మూడుసార్లు అధికారం చేపట్టిన మోడీ సర్కార్ తెలంగాణకు ఈ బడ్జెట్ లో కూడా తీరని అన్యాయం చేశారని బదులిచ్చారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేసినా కర్రోళ్ళ స్వప్న భాస్కర్

గోపాల్ పేట్:- మండల కేంద్రంలో రాంనగర్ కాలనీ చెందినా యాప చెట్టు పెద్ద లక్ష్మమ్మ (63) అనారోగ్యంతో మరణించింది ఈ విషయం తెలుసుకున్న కర్రోళ్ళ స్వప్న భాస్కర్ గారు మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం వారి భర్త యపచెట్టు ఆశన్నకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సర్వే




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిరక్షించాలని నల్లగొండ జిల్లా ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సర్వే జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వే నిర్వహించి అనంతరం కమిటీ వేసి డివిజన్ అధ్యక్ష కార్యదర్శి లు నల్లబెల్లి జగదీశ్, కోరే రమేష్, మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు చదువుతున్న ఈ కళాశాలల మౌలిక సదుపాయాలు కల్పించాలి, హాలియా కి ప్రభుత్వం చొరవ తీసుకొని హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల కు ప్రహరీ గోడ నిర్మించాలి, అదే విధంగా గతం లో కొన్ని ప్రభుత్వాలు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసి కొంతకాలం వరకే దాన్ని అమలు చేసి మల్ల పూర్తిగా ఆ పథకాన్ని విద్యార్థులకు అందని ద్రాక్షలా అందిన పరిస్థితి ఉంది గత ప్రభుత్వాల ల కాకుండా ఈ తెలంగాణ లో ఈ కొత్త ప్రభుత్వం అయినా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి విద్యార్థుల కు మధ్యాహ్న భోజనం అందించాల నీ వారు ప్రభుత్వాని డిమాండ్ చేశారు లేని పక్షం లో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం లు నిర్వహిస్తాం అని చెప్పారు. ఈ కార్యక్రమం లో వర్షిత్, చందు, జానీ, స్వప్న, సంధ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయాలుగా సంక్షేమ హాస్టల్స్



ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ

ప్రజా గొంతుక /మర్రిగూడ: జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ సమస్యలకు నిలయాలుగా మారాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ అన్నారు.మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ ను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ బాలుర హాస్టల్ కి సొంత భవనం లేకపోవడం వల్ల విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని వెంటనే సొంత భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ మర్రిగూడ మండల కార్యదర్శి ఇస్సిల్ల మహేందర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ హాస్టల్స్ లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా స్నానపు గదులు, మరుగుదొడ్లు నిర్మించాలని, గదులలో లైట్స్, ఫాన్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలని, దుప్పట్లు, ప్లేట్లు, పెట్టెలు వెంటనే అందించాలని, మంచినీటి కోసం వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదే విధంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బెస్ట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.హాస్టల్స్ సమస్యలు పరిష్కారం చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు.హాస్టల్ వార్డెన్లు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని అన్నారు.సందర్శన చేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ సభ్యులు ప్రవీణ్, అన్నపాక అనిల్,వెంకటేష్ కిరణ్, హనుమంతు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# టీజేఏ 10వ ఫౌండేషన్ డే లో పాల్గొన్న సూర్యాపేట జిల్లా కమిటీ



అభినందించి షీల్డ్ లను బహూకరించిన టీజేఏ రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

హైదరాబాద్ రవీంద్రభారతిలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ పదవ ఫౌండేషన్ డే కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, కొల్లోజు నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.సూర్యాపేట జిల్లాలో ఉత్తమ సభ్యత్వాలు చేయించి టీజేఏ ను మండల స్థాయిలో తీసుకెళ్లిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కదిరి వెంకట రమణారావు షీల్డ్ లు అందజేసి అభినందించారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల జాతర

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీ లోని రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతర శ్రీ రేణుక ఎల్లమ్మ గౌడ సంఘం యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనం నైవేద్యాన్ని సమర్పించారు . ఈ సందర్భంగా యూత్ నాయకులు అమ్మవారిని దర్శించుకోవడం ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం వన మహోత్సవం సందర్భంగా ఆలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ బోనాల జాతరలో సంఘ నాయకులు బలిజ రాజారెడ్డి, ఆది పెల్లి మహేష్ గౌడ్, గారి పెల్లి ప్రసాద్ గౌడ్, పోతుగంటి రా ము గౌడ్, సామల వేణుగోపాల్,,అండగొని రామ గౌడ్, గో డాల లింగం గౌడ్, బండి శ్రీనివాస్ గౌడ్ , మోతుకూరి శ్రీనివాస్ గౌడ్, మూర్తి, రాజు ,సాయి కృష్ణ భరత్ ,కళ్యాణ్, సంఘ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి



సునీల్ మాదిగ..

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.బోనకల్ మండల కేంద్రంగా జరిగిన సమావేశం ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల అధ్యక్షుడు తోటపల్లి చిన్న సైదులు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథి గా ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 24 న ఖమ్మం జిల్లా కేంద్రంగా అంబేద్కర్ భవన్ నందు ఉదయం 11 గంటలకు జరుగు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని సుప్రీంకోర్టు తీర్పు వెలువడే లోపే ప్రతి గ్రామంలో జండావిష్కరణ కార్యక్రమం జరగాలని పూర్తిస్థాయి నిర్మాణం జరగాలని కనుక పూర్తి గ్రామస్థాయి నుండి మండల స్థాయి నియోజకవర్గస్థాయి నాయకత్వం సమావేశం హాజరు కావాలని మాదిగల ఆకాంక్షన ఎస్ సి వర్గీకరణ ఆకాంక్ష నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోయం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక నాగరాజు మాదిగయం ఆర్ పి ఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి బలవంతపు నరసింహారావు మాదిగ (భీమ్)ఇరుగు జ్ఞానేష్ మాదిగగద్దల రవి మాదిగ ఆదూరి ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నరు

## నేడు కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం

మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు టిఆర్ఎస్ నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు

# ఇందిరా మహిళా డైరీపై మహిళా సమైక్య సభ్యులకు అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. కలెక్టర్ ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలోని నాలెడ్జి సెంటర్ లో ఇందిరా మహిళా డైరీపై నిర్వహించిన సదస్సులో పాల్గొని మహిళా సమైక్య సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రారంభించే వ్యాపారంపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. వ్యాపారం ఎక్కువ కాలం కొనసాగేలా సమిష్టి సహకారంతో ముందుకు సాగాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం ద్వారా, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులచే పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టి విజయవంతంగా పూర్తి చేసుకుంటున్నామన్నారు. 85 శాతం పనులు పూర్తయ్యాయని మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేసి జిల్లాకు మంచిపేరు తేవాలన్నారు. మహిళా సంఘాలచే మహిళా శక్తి కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ ల తయారుచేసుకున్నామన్నారు. మహిళల కోసం మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ పథకాల కార్యాచరణ చేపట్టామన్నారు. మహిళలు వ్యాపారాన్ని ప్రారంభించే ముందు ఉత్పత్తి అయ్యే వస్తువుకు సంబంధించి డిమాండ్ మార్కెటింగ్ కు సంబంధించి కార్యాచరణపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. మహిళా సంఘాలన్నీ ఒకేచోట ఒకే విధమైన వ్యాపారాలను నిర్వహించడం కాకుండా ఆయా ప్రదేశాల డిమాండ్ మార్కెటింగ్ పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాలను ప్రారంభించాలన్నారు. వ్యాపారాన్ని సమిష్టిగా నిర్వహించడమే కాకుండా వ్యాపార వృద్ధి కూడా సంపూర్ణ సహకారంతో పరస్పర అవగాహనతో ఎలాంటి అపోహలకు తావులేకుండా చేపట్టినప్పుడే అద్భుతమైన విజయాన్ని చవిచూడగల్గుతామన్నారు. స్వయం సహాయక సంఘాలచే చేపట్టిన వ్యాపారాలు అనుకున్న విజయాలు సాధించినప్పటికి, కొంతకాలానికి వ్యాపారం మానేస్తారని కొంతకాలం నడిపించామా తర్వాత మూసివేసాం అన్న చందంగా కాకుండా మంచి నాణ్యతతో డిమాండ్ కు తగ్గ సరఫరా అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొని వ్యాపారాన్ని దినదిన అభివృద్ధి చేసుకోవాలన్నారు. వ్యాపారాన్ని ఎక్కడ ప్రారంభించాలనుకున్న మన సామర్థ్యం తోటివారి సహకారం నిజాయితీ గురించి స్పష్టమైన అవగాహన పొందాలన్నారు. వ్యాపారాన్ని సునాయాసంగా లాభసాటిగా మార్చుకోగలిగే ధీమాతో మహిళా సంఘాలన్నీ సమన్వయంతో ఆదర్శంగా ముందుకు సాగాలన్నారు. మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో మీ సేవా కేంద్రాలు ఈవెంట్ మేనేజ్మెంట్, డైరీలు డైరీ వ్యాపారాలు క్యాంటీన్ల ఏర్పాటు బ్యూటీ పార్లర్ ల ఏర్పాటు తదితర అన్నిరకాల ఉపాధికల్పనకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించడంతో పాటు రుణ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన తెలిపారు. డిమాండ్ ప్రాతిపదికన యూనిట్లు ఎంచుకుంటే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మహిళలతో అభిప్రాయాలు వారి అనుభవం ఆలోచనలను కలెక్టర్ పంచుకున్నారు. అంతకుముందు కలెక్టర్ మీనవోలు గ్రామంలో మిల్క్ డైరీ నడుపుతున్న కేంద్ర నిర్వాహకులు మహబూబ్ తో ముచ్చటించారు. డైరీ వ్యాపారం నిర్వహణ, లాభనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. డైరీ వ్యాపారానికి అనువైన పరిస్థితి గురించి, అభివృద్ధి గురించి ఆరా తీశారు. నాలెడ్జి కేంద్రం వద్ద మొక్కలు నాటారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఎర్రుపాలెం లో ప్రస్తుతం నడుస్తున్న చిల్లింగ్ కేంద్రాన్ని భవనంలోకి మార్చడానికి, మిల్క్ సీలింగ్ సెంటర్ ఏర్పాటుకు అనుకులతను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణు మనోహర్ డీఎల్పివో కె.కిషోర్ అడిషనల్ డిఆర్డీవో మహ్మద్ నూరుద్దీన్ ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషాశారద, ఎంపిడిఓ సురేందర్ ఖమ్మం విజయ డైరీ మేనేజర్ సిద్దేశ్వర్ గౌతమి జిల్లా సమైక్య అధ్యక్షురాలు టి. సుహాసిని ఇందిరా డైరీ అధ్యక్షురాలు అన్నపూర్ణ డిపిఎం ఏపీఎంలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధారం గండి ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలను ప్రకటించిన దేవాదాయ శాఖ



ప్రత్యేక శ్రద్ధ వహించిన మేఘారెడ్డి కమిటీ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి కి దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన ఆలయ ధర్మకర్తలు గ్రామస్తులు వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం బుద్ధారం గ్రామ శివారులో గల గండి ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలుగా పెంటారావు మధుకర్ రావు తిరుపతయ్య బల్మూరి రవి గౌడ్ బందుల భాగ్యమ్మ మూడావత్ తార్య పానుగంటి లక్ష్మీలను ఆలయ ధర్మకర్తలుగా ప్రకటిస్తూ మంగళవారం దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది తమపై నమ్మకం ఉంచి తమను ఆలయ కమిటీ ధర్మకర్తలుగా ప్రకటించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## ఏ ఎస్ ఐ నుంచి ఎస్సైగా దారెల్లి బాలస్వామి కి పదోన్నతి



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గత రెండు సంవత్సరాలుగా ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న దారెల్లి బాలస్వామి కి ఎస్సైగా పదోన్నతి పొందారు పదోన్నతపై ఎస్సైగా కొత్తగూడెం జిల్లాకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు గత 41 సంవత్సరాలుగా పోలీస్ విధు లో పనిచేస్తున్నట్లు తెలిపారు బాలస్వామి స్వగృహం మండలానికి పక్కనే ఉన్న చింతకాని తనకి పదోన్నతి కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా పోలీసు అధికారులకు మరియు బాలస్వామి ఈ బోనకల్ మండలంలోని అన్ని పార్టీల నాయకులకు అనుకూలంగా ఉన్న మంచి వ్యక్తి ఆయన కి ఎస్సై పోస్ట్ రావటం బోనకల్ పోలీస్ స్టేషన్లో మంచి పేరు సంపాదించుకున్న మహా వ్యక్తి బాలస్వామి పదోన్నతి పొందడం పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇరుగు జానేషు మర్రి ప్రేమ్ కుమార్ ఎస్కే షరీఫ్ ఎస్కే నభి సాహెబ్ మంద నాగరాజు నాగభూషణం తదితరులు శు భాకాంక్షలు తెలిపారు.

## దివ్యాంగులకు అండగా ఉందాం!!



శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి
ప్రజా గొంతుక /షాద్ నగర్

కేశంపేట మండలంలోని అర్హులైన దివ్యాంగులందరికీ సుమారుగా 400 బస్సు పాసులు ఉచితంగా అందజేసిన శ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ కేశంపేట్ మండల ఇంచార్జ్ సూరమోని యాదయ్య, విహెచ్పిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, విహెచ్పిఎస్ మండల మహిళా ఇంచార్జ్ మమత, హైదరాబాద్ టిఎస్ఆర్టిసి వన్ డిపో పి.హెచ్.సి బస్సు పాస్ ఇంచార్జ్ శ్రీరామ్, మాజీ సర్పంచ్ శివయ్య, నర్సింలు, యాదయ్య, బాబయ్య, సత్యం, లక్ష్మయ్య, టైలర్ యాదయ్య, శంకర్, రామచంద్రయ్య, రామచంద్ర, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నిడమనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బదిలీల ఆత్మీయ సన్మాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం// నిడమనూరు//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం నిడమనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బదిలీల ప్రక్రియ లో భాగంగా కార్యాలయ సిబ్బంది మంగా నాయక్,ఇందిర,లక్ష్మి, యాకూబ్,రాజు బదిలీలపై వేరే సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు వెళ్లనున్నారు ఈ కార్యక్రమములో వారిని శాలువాతో సన్మానించిన సీనియర్ డాక్యుమెంట్ రైటర్ వైద్యం నర్సయ్య, షేక్ షాకీర్ నాగరాజు,పాల్గొన్నారు

## తెలంగాణకు అన్యాయం కేంద్ర బడ్జెట్‌లో...

సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :




కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారని ఓదెల మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి అన్నారు.ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కోసమే బడ్జెట్ పెట్టినట్లు ఉందని విమర్శించారు వాళ్ల ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే రెండు రాష్ట్రాలకు కేటాయింపులు చేశారని మండిపడ్డారు.మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు విభజన చట్టం గురించి చాలసార్లు ప్రస్తావించారు కానీ తెలంగాణ అన్న పదం కూడా వాడలేదని ధ్వజమెత్తారు హైదరాబాద్ మినహా ఉమ్మడి 9 జిల్లాలు వెనుకబడిన జిల్లాలుగా గుర్తించినప్పటికి తెలంగాణకు కేటాయింపులు లేవని ఈవిషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించడంలో తమకు అభ్యంతరం లేదు,కానీ తెలంగాణకు కేటాయింపులు లేకపోవడం బాధాకరమని చెప్పారు పాలమూరు జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తిచేయాలని సీఎం, మంత్రులు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని అన్నారు.విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీల ప్రస్తావన లేకపోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని,ఇద్దరు మంత్రులు ఉన్నారు అయిన తెలంగాణకు దక్కింది ఏం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.వచ్చే ఎన్నికల్లో బీజేపీకి బుద్ధిచెప్పాలని అన్నారు. తెలంగాణ హక్కుల సాధనకు అందరూ ఎంపీలు కలిసికట్టుగా పోరాడేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ హక్కుల సాధనకు అలుపులేని పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## గృహ నిర్మాణ సంఘం ఎన్నికల్లో విజేతలు...



ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి :

ది అడ్వకేట్స్ సహకార గృహ నిర్మాణ సంఘం లి. కరీంనగర్ కు జరిగిన ఎన్నికల్లో విజేతల వివరాలు ఎస్ సి/ఎస్ టి కాటగిరి లో ఒక్క డైరెక్టర్ కు గాను ధనుక రాజశేఖర్ రావు, మహిళ క్యాటగిరిలో రెండు డైరెక్టర్ల గాను పోత్తూరు భాగ్యలక్ష్మి,మూల తిరుమల దేవి, జనరల్ కేటగిరి ఆరు డైరెక్టర్లు లకు గాను నగునూరి పరమేశ్వర్, పోలు వెంకట రాజ్ కుమార్, సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, హార్కల చక్రధర్, దాసరి రాంరెడ్డి,పూరెల్ల రాములు మంగళవారం జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారని ఎన్నికల అధికారి ఏ,కరణ్ కుమార్ తెలిపారుమొత్తం 341 ఓట్లకు గాను 288 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## జిల్లా రైతులు, రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోండి: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జిల్లా 23: ములుగు జిల్లా రైతులకు తెలియజే యునది ఏమనగా, రైతు బీమా దరఖాస్తు కొరకు మీ మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా, మండల వ్యవసాయ అధికారి కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగలరని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కావల్సిన పత్రాలు :దరఖాస్తు పారం.బీమా పొందవల్సిన రైతు పట్టాపాసు బుక్.రైతు ఆధార్ కార్డ్.నామిని ఆధార్ కార్డు అర్హతలు :18-59 సంవత్సరాల వయస్సు కలిగి వుండాలి.జూన్, 28, 2024లోపు పెట్టా పాస్ బుక్ జారి చేయబడిన రైతులు అర్హులు.14 ఆగస్టు 2006 నుండి 14 ఆగస్టు 1965 మద్య జన్మించిన రైతులు అర్హులు.కొత్త పట్టా పాస్ బుక్ పొందిన రైతులు ఆగస్టు 5 లోపు దరఖాస్తు చేసుకోగలరు. ఇంతకు ముందు నమోదు చేసుకున్న రైతులు మార్పులు ఏమైన వుంటే సంబందిత వ్యవసాయ విస్తరణ అదికారికి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసు కోగలరని జిల్లా కలెక్టరు ఆ ప్రకటనలోకోరారు.

## లహరి బస్సును ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ లో నూతనంగా ప్రారంభమైన లహరి ఏపీ స్లీపర్ అండ్ సిట్టర్ బస్సును ప్రారంభించడానికి విచ్చేసిన ముఖ్య అతిథి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని డిపో మేనేజర్ శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా బస్సు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ బస్సు సేవలు భద్రాచలం టు బిహెచ్ఇయల్ వరకు కొనసాగుతాయని తెలియజేశారు. ప్రయాణికులు.వినియోగించుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్,కొండశెట్టి కృష్ణమూర్తి,ఎండి నవాబ్, నర్రా రాము, అరికెల తిరుపతిరావు, భీమవరపు వెంకటరెడ్డి, కడియం రామాచారి, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

ఐక్యంగా ఉంటేనే జర్నలిస్టులకు మనగడ
టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు విజయ్ ,జిల్లా అధ్యక్షుడు అశోక్ సభ్యత్వ నమోదు మాస్ క్యాంపెయిన్
ప్రజా గొంతుక ప్రతినిధి :వరంగల్ 23/07




జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కుల విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు పోడేటి అశోక్ లు డిమాండ్ చేశారు.మంగళవారం వరంగల్ తూర్పులో ఫెడరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల స్వామి దాస్ అధ్యక్షతన నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు మాస్ క్యాంపెయిన్ ప్రారంభ కార్యక్రమానికి ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జక్కుల విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తున్నారన్నారు. వృత్తి ని పరిరక్షణకు జర్నలిస్టులు ఐక్యంగా ఉంటేనే మనుగడ సాధించగలుగుతారన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ అహర్నిషలు పాటుపడుతూ పోరాటాలు చేపడుతుందన్నారు. నేటి పరిస్థితుల్లో చిన్న పత్రికలు, మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు క్రీయశీలక పాత్రను పోషిస్తున్నారన్నారు. ప్రజల సమస్యలను ప్రతిబింబించే కథనాలు, కవరేజీ లను చేయడంలో తమ బాధ్యతను నెరవేర్చుతున్నారని తెలిపారు. ఈక్రమంలో అనేక ఆటుపోట్లు ఎదురైనా సమాజహితం రాజీపడకుండా వృత్తిని కొనసాగిస్తున్నారన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు చిన్న చూపుగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టులకు అనేక హామీలు ఇచ్చి కిందటి ప్రభుత్వం మోసగించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో జర్నలిస్టులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రెస్ అకాడమీ ప్రత్యేక చోరువ కనపర్చాలన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై పగడ్బంధి చర్యలు చేపట్టాలన్నారు. అక్రిడిటేషన్ కార్డులు వృత్తిలో కొనసాగుతున్న ప్రతి జర్నలిస్టుకు బేషరతుగా జారీ చేయాలన్నారు. అక్రిడిటేషన్ జిల్లా స్థాయి కమిటీల సూచనలు తప్పనిసరిగా పరిగణించి ఎంపానల్ లో చేర్చాలన్నారు. ఇండ్ల స్థలాల, ఇండ్లు మంజూరు చేయాలన్నారు. వరంగల్ నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జర్నలిస్టులకు వెంటనే అప్పగించాలన్నారు. ఈసమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తుందన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, బోనాల సాంబయ్య, కార్యదర్శి కోశాధికారి గాయపు రాజు రెడ్డి, కార్యవర్గ సభ్యులు బావండ్లపల్లి కిరణ్ కుమార్, వెల్లి రాజేందర్, జర్నలిస్టులు డాక్టర్ పాలడుగుల సురేందర్, కృష్ణమోహన్, పాషా, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు సహకారంతోనే శాంతిభద్రతల పరిరక్షణ

ప్రజా గొంతుక/ కేసముద్రం /జూలై/23



జర్నలిస్టుల సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యపడుతుందని, అక్రమ వ్యాపారాలు సంఘ విద్రోహ శక్తులను అరికట్టాలంటే జర్నలిస్టుల సహకారం ఎల్లవేళలా ఉండాలని కేసముద్రం మండల ఎస్సై మురళీధర్ రాజ్ అన్నారు. ఆదివారం కేసముద్రం మండల ఎస్సై గా నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాంతి భద్రతలను పరిరక్షించే విషయంలో మా సహకారం ఎల్లవేళలా మీకు ఉంటుందని... శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ ఏ సమాచారమైనా ముందుగా తెలిసేది జర్నలిస్టు సోదరులకేనని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ విషయమైనా జర్నలిస్టుల దృష్టికి వస్తే వెంటనే తమకు తెలియజేసి శాంతి భద్రతల విషయంలో మీడియా పాలుపంచుకోవాలని కోరారు. అక్రమ వ్యాపారాలు, సంఘ విద్రోహ శక్తులు, ప్రజా వ్యతిరేక కార్యకలాపాలు చేసే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎల్లవేళలా మీడియా సోదరుల సహకారం ఉండాలని కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జర్నలిస్టులు సత్యనారాయణ, వేల్పుల రేవంత్, పందుల రవిచంద్ర, బోడ ప్రశాంత్, గాజుల రవి, మిట్టగడుపుల మహేందర్, యాకాంబరం, తదితరులు పాల్గొన్నారు%ళి7/23, 7:44 ౖావీరి ూఫ్ఎఋతీఋఋ ఋతీ్ఝఋ%: కేసముద్రం ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):జర్నలిస్టుల సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యపడుతుందని, అక్రమ వ్యాపారాలు సంఘ విద్రోహ శక్తులను అరికట్టాలంటే జర్నలిస్టుల సహకారం ఎల్లవేళలా ఉండాలని కేసముద్రం మండల ఎస్సై మురళీధర్ రాజ్ అన్నారు. ఆదివారం కేసముద్రం మండల ఎస్సై గా నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా %బఴయిష్ర% 143 అధ్యక్షుడు ఏసల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాంతి భద్రతలను పరిరక్షించే విషయంలో మా సహకారం ఎల్లవేళలా మీకు ఉంటుందని... శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ ఏ సమాచారమైనా ముందుగా తెలిసేది జర్నలిస్టు సోదరులకేనని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ విషయమైనా జర్నలిస్టుల దృష్టికి వస్తే వెంటనే తమకు తెలియజేసి శాంతి భద్రతల విషయంలో మీడియా పాలుపంచుకోవాలని కోరారు. అక్రమ వ్యాపారాలు, సంఘ విద్రోహ శక్తులు, ప్రజా వ్యతిరేక కార్యకలాపాలు చేసే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎల్లవేళలా మీడియా సోదరుల సహకారం ఉండాలని కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జర్నలిస్టులు సత్యనారాయణ, వేల్పుల రేవంత్, పందుల రవిచంద్ర, బోడ ప్రశాంత్, గాజుల రవి, మిట్టగడుపుల మహేందర్, యాకాంబరం, తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



అందించిన జంగిటి విద్యానాథ్
ప్రజా గొంతుక న్యూస్ / బచ్చన్నపేట మండలం

గత కొన్ని రోజులుగా బచ్చన్నపేట మండలంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యానాథ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, చిన్న రామచర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన కీ శే రామగళ్ల ఎల్లమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యా నాథ్ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి 5000రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ కర్ణాకర్ రెడ్డి. ఉప అధ్యక్షులు బెజగం నరేష్ యూత్ అధ్యక్షులు రామగళ్ల సంతోష్ ,జిల్లా మహిళా ఉప అధ్యక్షురాలు పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి ,గ్రామ మహిళా అధ్యక్షురాలు గుళ్ళపల్లి ఊర్మిళ ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పిన్నింటి బాపు రెడ్డి, గుడికందుల యాదగిరి, గాదెపాక వెంకటనర్సయ్య, మరియు కార్యకర్తలు యవల్ల అంజన్ కుమార్, గందమళ్ళ ప్రశాంత్,కంత్రి అనిల్, నర్మెట సాయి మరియు గ్రామస్తులు, గాదెపాక మల్లయ్య, గాదెపాక లక్ష్మయ్య మరియు మండల యువజన నాయకులు కళ్లెం రమేష్ పాల్గొన్నారు

## ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు


ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలుసందర్భంగా జనగామ ( చంపక్ హిల్స్ ) లోని ఆదితి వసతి గృహంలో అనాథ పిల్లల మధ్య బచ్చన్నపేట మండలం పడమటికేశవాపూర్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ ఆధ్వర్యంలో ఎంపీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్టింగ్ చేసి అన్నదానం మరియు పండ్లు పెన్సిల్ పంపిణీ చేయడం జరిగింది రమేష్ మాట్లాడుతూ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టిరోజు వేడుకలను అమ్మ నాన్న లేని పిల్లల అనాథ పిల్లల మధ్య జరుపుకొని వారికి అన్నదానం పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే ఎంపీ చామల కిరణ్ కుమార్ ముమ్ముందు ఇలాంటి పుట్టీరోజు వేడుకలు మరెన్నో జరుపుకొని ఇంక పై స్తాయి పదవులను అనుభవించి ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజలకు మరిన్ని సేవలు చేయలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల మాజీ అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి, బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్, యూత్ కాంగ్రెస్ బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు పోచంపల్లి నాగరాజు,ప్రధాన కార్యదర్శి అఖిల్ మాల,యువ నాయకులు మచ్చ సందీప్,కంటెమ్ కరుణాకార్, ముద్దసాని అనిల్,అభి వర్మ,సంజయ్ గౌడ్, భాస్కర్,ఉమ్మెంతల సంతోష్ రెడ్డి,కాసర్ల రాజు,కనకరాజు, దాచేపల్లి అఖిల్,అరవింద్,ఏకంత్,భధన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## నేడు మార్కెట్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారోత్సవం

కార్యకర్తలు నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనండి
బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నల్ల నాగుల శ్వేత వెంకట చారి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండలం నుండి అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొనగలరని బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. నేడు ప్రమాణస్వీకారం చేయబోతున్న నల్ల నాగుల శ్వేత వెంకట చారి కి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితం చేసినందుకు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ,సీఎం రేవంత్ రెడ్డి కి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు వస్తాయని, నల్ల నాగుల శ్వేత వెంకట్ చారి కి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషకరమైన విషయమని బచ్చన్నపేట మండలం ప్రజలు సంతోషించవలసిన విషయం అని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి అన్నారు

# తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న వెనుకబడేయబడ్డ ముదిరాజులకు రిజర్వేషన్ కల్పించి న్యాయం చెయ్యాలి

**ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)**



జనాభా ప్రాతిపదికన ముదిరాజుల రిజర్వేషన్ బి సి డి నుండి బి సి ఎ గ్రూపుకు మార్చిన జీవో ఎంఎస్ నెం. 15 తేది: 19–02–2009, పునరుద్ధరించి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ–2023 అభయ హస్తం మేనిఫెస్టో, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వాగ్దానం ప్రభుత్వం ద్వారా అమలు చేయుట గురించి కులకచర్ల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముదిరాజ్ సంఘం సలహాదారులు గాదె మహిపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రిజిస్టర్ నెంబర్. 24/1954 గత 15 సంవత్సరాల క్రితం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముదిరాజుల యొక్క స్థితిగతులను పరిశీలించి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఉద్యమాల నేపథ్యంలో ముదిరాజులను బిసి–డి నుంచి బిసి–ఏ గ్రూపులోకి మార్చి జీవో ఎంఎస్ నెం. 15/ 2009 ద్వారా మార్చడం జరిగింది.

తెలంగాణ ప్రాంతంలో ముదిరాజులు అనేక సంవత్సరాలుగా సామాజిక, విద్యా, ఆర్థిక, ఉద్యోగ మరియు అన్నిరంగాలలో వెనకకు నెట్టివేయబడ్డారు తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉద్యమంలో కూడా ముదిరాజుల ముందుండి పోరాటం చేసిన విషయం అందరికీ తెలిసిందే, జనాభాలో అత్యధిక శాతం మత్స్యకార వృత్తిపైన, తోటల పెంపకం పైన, కావల్ కారు వృత్తి పైన, ఆధారపడి విద్యా ఉద్యోగ రంగాల్లోనే కాక రాజకీయంగా కూడా చాలా వెనుకబడి ఉన్నారు తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి అలసత్వం లేకుండా ముదిరాజులను బిసి–డి గ్రూపు నుంచి బీసీ–ఏకు మార్చిన జీవో ఎంఎస్ నెం. 15 వెంటనే పునరుద్ధరణ చేయగలరని మనవి. ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అసెంబ్లీ ఎన్నికలు–2023లో అభయ హస్తం మేనిఫెస్టో, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో వాగ్దానం చేసిన విధంగా జిఓ ఎంఎస్ నెంబర్ 15 తేదీ 19–02– 2009 పునరుద్ధరణ, ముదిరాజ్, తెనుగోళ్లు సామాజిక వర్గాలను ముదిరాజులను బిసి–డి గ్రూపు నుండి బీసీ–ఏ మార్పునకు కట్టుబడి ఉంటారని పూర్తి విశ్వాసంతో యావత్తు తెలంగాణ ముదిరాజ్ అందరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావడానికి హితోదికంగా కృషి చేసి గత ఎనిమిది నెలలుగా మీరు ఇచ్చిన హామీని నెరవేరుస్తారని మేము ఆశించాం ఇప్పటికే అనేక విద్య ఉద్యోగ అవకాశాలలో అవకాశాలు కోల్పోతున్నాం కాబట్టి తొందరగా మా సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నాము అదేవిధంగా ముదిరాజుల అభివృద్ధికి న్యాయపరమైన డిమాండ్ల ను నెరవేర్చాల్సిందిగా కోరుతున్నాంముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటుకు ధన్యవాదాలు తెలియజేస్తూ దానికి సంఖ్యాపరంగా కూడా ఆలోచించి ప్రతి సంవత్సరానికి 1000 కోట్లు నిధులు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం %+టామీ చీశీ. 98, 74,04 ం%15ల ప్రకారము చెరువు,కుంటలపై మాత్స్య సంపదపై తెలుగు, ముద్రాసి, ముదిరాజ్ కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా మరియు మాత్స్య సొసైటీలో సభ్యత్వం సరళీకృతం చేసే విధంగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతున్నాం ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు సరిపడా నిధులు కేటాయించాలి అసంఘటిత రంగంలో కార్మికులుగా ఉన్నవారికి గుర్తింపు కార్డులు ఇచ్చి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నాం వెనకబడిన తరగతులు మరియు ప్రత్యేకించి ముదిరాజులకు కేటాయించబడిన అసైన్డ్ భూములను పునరుద్ధరణ చేసి పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేసి వారి హక్కులకు పూర్తి పటిష్టమైన చర్యలు చేపట్టాలి కేంద్ర ప్రభుత్వానికి బీసీ క్రిమిలేయర్ విధానాన్ని ప్రత్యేకించి ముదిరాజుల గూర్చి తొలగించమని సిఫారసు చేయాలిఇతర బీసీ కులాలు, చేనేత కార్మికులకు, గౌడ కులస్తులకు, ఇస్తున్నట్లుగానే ముదిరాజ్ మత్స్యకారులకు 50 సంవత్సరాలు నిండిన వారికి ఆసరా పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాలలో ఉన్న ముదిరాజుల కొరకు ప్రత్యేక ముదిరాజ్ గురుకుల పాఠశాలలు కళాశాలలు ఏర్పాటు చేయాలి తెలంగాణ రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజులకు రాజకీయ రంగంలో సరియైన ప్రాతినిధ్యం లేనందున చట్టసభల్లో జిల్లా పరిషత్ ఎన్నికల్లో, స్థానిక సంస్థల్లో మరియు కార్పొరేషన్లలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ముజాహిద్వార్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పోమాల అనంతయ్య, నియోజకవర్గ నాయకులు కాటన్ పల్లి మహిపాల్, కుసుమసముద్రం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మహమ్మదాబాద్ లాలు, ముదిరాజ్ సంఘం మండల నాయకులు కొండ ఆంజనేయులు, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు బోయిని భీమయ్య, విజయ్ (సాక్షి ), పగిడాల నర్సింలు (వార్త), తీగల రమేష్ (మన తెలంగాణ), వెన్నచెడు రాజు, బీసీ సంఘం గ్రామ ఇప్పాయిపల్లి చెన్నయ్య, బైరం చెన్నయ్య, బైరం వెంకటయ్య, మోత్కూరి శ్రీనివాసులు, పర్వతపురం శ్రీశైలం, చాపల తిరుపతి, శవుకు శ్రీనివాస్,గుడిసె చందు, నవపేట్మహేందర్, బైరం కేశవులు, కే.ధనుంజయ్, కోడికి చంద్రమౌళి,జిల్లెల్ల అంజిలయ్య, లక్ష్మయ్య, కొత్తపేట శివయ్య తదితరులు పాల్గొన్నారు.